
కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 23, జూన్ 2025 | 16 పేజీలు



పెద్దపల్లి ప్రభాతవార్త : గత ప్రభుత్వము 2020 సంవత్సరంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి అమలు చేసింది. ఎక్కడ చూసినా సమస్యలు పుట్టుకొచ్చాయి. భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంతో మంది రైతులు నానావస్థలు పడ్డారు.




2 లో..

# ప్రారంభమైన పరిశీలన

మండల స్థాయిలో తాసిల్దారు కార్యాలయం నుండి ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి ఆ తర్వాత హైదరాబాద్ రెవెన్యూ కార్యాలయానికి రైతులు చెప్పులు అరిగేలా తిరిగారు. అయినప్పటికీ భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సంవత్సరాల తరబడి వేచి చూశారు. పట్టా భూములు సీలింగ్ భూములుగా ధరణి పోర్టల్ లో చూపించడం కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తూ వచ్చారు.

ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు.. మండల స్థాయిలో విభజన ఆగస్టు 15 నాటికి సమస్యల పరిష్కారం

## పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలం

ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి

విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి : తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు,

ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షలో పాల్గొన్న మంత్రులు , కలెక్టర్, ఎమ్మెల్యేలు

2వ పేజీలో...




కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆడిటోరియం హాల్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షలో కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

## గిరిజన ప్రజలను దోచుకుంటున్న పట్వారీలు, ఫారెస్టు గార్డులు

- పట్వారీల వ్యవస్థను బలపరుస్తున్న విష్ణుదేవ్ ప్రభుత్వం - అణచివేతకు గురైన ప్రజలు ప్రజా ఉద్యమాన్ని, ప్రతిఘటన చర్యలను తీవ్రతరం చేయండి - మావోయిస్టు పార్టీ కుంట ఏరియా కమిటీ కార్యదర్శి దుల్లా

2 లో..

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు

ఇబ్రహీంపట్నం మండల పంచాయతీ కార్యదర్శులు

పుల్ల రామకృష్ణ | దౌడ ప్రవీణ్ | పూదరి మనోజ్
బొద్దుల సరిత | జిల్లా ప్రసాద్ | పట్నం దివాకర్
గూడూరు శ్రీకాంత్ | గుగ్గిళ్ళ నవీన్ | గజె శేఖర్
పాలెపు రమేష్ | ఎండి హర్షద్ | మండల సరిత
రాంపల్లి రవళి | సల్కం మహేందర్ | కుడుముల రాకేష్
కాముని రాణి | బూర్ల నిరోష

అభినందనలతో...

ఇబ్రహీంపట్నం మండల ప్రజలు.

# పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలం

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షలో పాల్గొన్న మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యేలు

## ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి

## విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్యాచరణ చేపట్టిందని, అవసరమైన డిజైన్ డిపిఆర్ రూపకల్పన పనులు జరుగుతున్నాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్లోని ఆడిటోరియం హాల్లో నిర్వహించిన సమీక్షలో పెద్దపల్లి జిల్లా నుంచి మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్లతో కలిసి హాజరయ్యారు. ఈ సమీక్షలో పెద్దపల్లి జిల్లా నుంచి విద్యాశాఖ అధికారి డి.మాధవి, వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్ధతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైన నిరు పేదలైతే పార్టీలకు అతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్యాచరణ చేపట్టిందని, అవసరమైన డిజైన్ డిపిఆర్ రూపకల్పన పనులు జరుగుతున్నాయని అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలని అన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు. విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్లో ఉన్న జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితుల పై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు పకడ్బందీ చర్యలు జిల్లాలో చేపట్టామని అన్నారు.జిల్లాలో ఉన్న 500 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని, రాబోయే విద్యా సంవత్సరంలో నాణ్యతతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతుల పై సైతం ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయ సాగు పై గ్రామాలలో సదస్సులు పెట్టి అవసరమైన సలహాలు, సూచనలు ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించామని అన్నారు. పంట మార్పిడి విధానం పట్ల విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో చాలా మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తి పంట తగ్గిపోతుందని, వరి సాగు విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో శాస్త్రవేత్తలను పంపి రైతులను చైతన్యవంతం చేయాలని, వివిధ రకాల పంటల సాగు, భూ సారం పెంచడం, తప్పుడు పద్ధతుల వల్ల కలిగే నష్టాల పట్ల రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, తమ ప్రాంతంలో చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం వల్ల అంతర్గం పాలకుర్తి మండలాలు తొలిసారి సాగునీరు వచ్చిందని అన్నారు. గతం కంటే రైతులకు రెండింతల పంట పండిస్తున్నారని, పూర్తి స్థాయిలో గానే మద్దతు ధరతో కొనుగోలు చేశామని, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ జరిగిందని అన్నారు. విద్యారంగంలో మంచి అభివృద్ధి పెద్దపల్లి జిల్లాలో జరుగుతుందని, పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన , నూతన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. సింగరేణి, ఎన్టిపిసి, ఆర్ఎఫ్సిఎల్, కేశోరాం సిమెంట్ వంటి సంస్థల డిఎంఎఫ్టి నిధులు జిల్లాకు రావడం లేదని అన్నారు. సింగరేణి, ఎన్టిపిసి యాజమాన్యాల ద్వారా రామగుండం మంథని ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు మౌలిక వస్తువుల కల్పన, అదనపు ఉపాధ్యాయుల ఏర్పాటు చేయాలని అన్నారు. ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 10 వేల ఎకరాలలో హార్టికల్చర్ పంటలు ఉన్నాయని, వీటిలో 5400 ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతున్నాయని తెలిపారు. !!గత 3 సంవత్సరాల 3073 ఎకరాలలో ఆయిల్ పామ్ పంటలు విస్తరించామని అన్నారు. అంతకుముందు 15 ఎకరాలలో నాటిన ఆయిల్ పామ్ పంట దిగుబడి ఈ సంవత్సరం నుంచి వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట ప్రస్తుత సంవత్సరం మరో వెయ్యి ఎకరాలలో విస్తరించేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నామని అన్నారు. గతంలో పెట్టిన ఆయిల్ పంప్ పంటల నిర్వహణ సబ్సిడీ నిధులు అందించామని అన్నారు. రైతు వేదికల లో సమావేశాలు క్షేత్ర స్థాయి పర్యటనల వల్ల ఆయిల్ పామ్ విస్తరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పండ్ల తోటల పెంపకం, కూరగాయల సాగు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి మాట్లాడుతూ, 54 క్లస్టర్ పరిధిలో 2 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, 2 లక్షల 11 వేల ఎకరాల వరకు వరి పంట సాగు అవుతుందని, 55 వేల ఎకరాల పత్తి ,మొక్క,కంది ఇతర హార్టికల్చర్ పంటలు మిగిలిన భూములలో సాగు అవుతాయని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు క్రింద లక్షా 80 వేల ఎకరాల ఆయకట్టు ఉందని అన్నారు. జూన్ నెలలో !!ఆరుతడి పంటల సాగు మాత్రమే జరుగుతుందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. 50 శాతం పత్తి కొనుగోలు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 55 వేల ఎకరాల వరి పంట సాగు ప్రారంభించారని, జ్యూలై నెలలో అధికంగా సాగు ప్రారంభం అవుతుందని అన్నారు. 3 కోట్ల రూపాయలతో 6600 క్వింటాళ్ల గ్రీన్ మేన్యూర్ సబ్సిడీపై పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు. జిల్లాలో 29 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని, మరో 3 వేల మెట్రిక్ టన్నులు అదనంగా బఫర్ స్టాక్ పెట్టుకుంటున్నామని, జిపిఎస్ ట్రాకర్ ద్వారా ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

# గిరిజన ప్రజలను దోచుకుంటున్న పట్వారీలు, ఫారెస్టు గార్డులు

**హుజూరాబాద్ (జమ్మికుంట ఆర్సీ) :** ప్రజా వ్యతిరేక అటవీ రక్షకులు మరియు పట్వారీల దోపిడీ మరియు దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని మరియు ప్రతిఘటన చర్యలను తీవ్రతరం చేయండి అంటూ సీపీఐ (మావోయిస్టు) పార్టీ కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి దుల్లా పేరిట ఆదివారం కుంట బ్లాక్లోని కుంట, గొల్లపల్లి, కిష్టారం, చింతగుఫా, పోలంపల్లి, దోర్నపాల్, ఎర్రబోర్, భెజ్జి పోలీస్ స్టేషన్ల అంతర్భాగాలలో పనిచేస్తున్న ఫారెస్ట్ గార్డులు, పట్వారీలను హెచ్చరిస్తూ లేఖ విడుదల చేశారు. ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది... బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నక్సల్ నిర్మూలన, అభివృద్ధి పేరుతో పోలీసు శిబిరాలు/పోలీస్ స్టేషన్లను తెరిచి రోడ్లు వంతెన నిర్మాణ పనులు చేపడుతున్నాయని, మరోవైపు, అటవీ రక్షకులు, పట్వారీలు లోతట్టు ప్రాంతాలలోని గ్రామాల్లోకి ప్రవేశించి, పోలీసు బలగాలను ఉపయోగించి సామాన్య ప్రజల నుండి డబ్బును దోచుకుంటున్నారని, పట్వారీలు గ్రామం నుండి గ్రామానికి వెళ్లి 40 సంవత్సరాలుగా మూసివేయబడిన భూమి నుండి డబ్బును వసూలు చేస్తున్నారని, కొత్త పట్వారీని నిర్మించడం పేరుతో డబ్బును దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల, భేజ్జి పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని బందర్పదర్, రామనగరం, పొంటా భేజ్జి వంటి గ్రామాల్లోని భూములను కొలిచి డబ్బులు వసూలు చేశారని, అటవీ రక్షకులు వెదురు,అడవులను నరికి గ్రామసభ అనుమతి లేకుండా రవాణా చేయడం ప్రారంభించారని పేర్కొన్నారు. ఒకరి భూమిని, అడవులను ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బెదిరిస్తున్నారని, మొత్తంమీద, గిరిజనులు స్థానికుల నుండి శిక్షగా డబ్బు, మద్యం, కోడి, మేక, పంది ని కూడా డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ స్థానభ్రంశం, దోపిడీ, అణచివేత పేదలలో ఆగ్రహాన్ని సృష్టిస్తోందని,అందువల్ల, పైన పేర్కొన్న అన్ని రకాల దోపిడీ, అణచివేత మరియు నిరంకుశత్వాన్ని మా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) కొంటా ఏరియా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. అటవీ గార్డులు, పట్వారీల దోపిడీ,దోపిడీకి వ్యతిరేకంగా సామూహిక ఉద్యమం, ప్రతిఘటనను తీవ్రతరం చేయాలని, నీరు, అడవి, భూమిని కాపాడటానికి మరియు ఆత్మగౌరవ జీవితాన్ని గడపడానికి మరియు వర్గ పోరాటంలో భుజం భుజం కలిపి ముందుకు సాగాలని అన్ని అణచివేతకు గురైన విజ్ఞప్తి చేస్తుందని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక బిజెపి విష్ణు దేవ్ సాయి ప్రభుత్వానికి, అటవీ గార్డులు, పట్వార్ల దోపిడీకి వ్యతిరేకంగా సామూహిక ఉద్యమం, ప్రజా ప్రతిఘటనను నిర్వహించండి అంటూ ఆ లేఖ ద్వారా పిలుపునిచ్చారు.

# ప్రారంభమైన పరిశీలన

## ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు

## మండల స్థాయిలో విభజన ఆగస్టు 15 నాటికి సమస్యల పరిష్కారం

పెద్దపల్లి ప్రభాతవార్త : గత ప్రభుత్వము 2020 సంవత్సరంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి అమలు చేసింది. ఎక్కడ చూసినా సమస్యలు పుట్టుకొచ్చాయి. భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంతో మంది రైతులు నానావస్థలు పడ్డారు. మండల స్థాయిలో తాసిల్దారు కార్యాలయం నుండి ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి ఆ తర్వాత హైదరాబాద్ రెవెన్యూ కార్యాలయానికి రైతులు చెప్పులు అరిగేలా తిరిగారు. అయినప్పటికీ భూ సమస్యలు పరిష్కారం కాకపోవ డంతో సంవత్సరాల తరబడి వేచి చూశారు. పట్టా భూములు సీలింగ్ భూములుగా ధరణి పోర్టల్ లో చూపించడం కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ను బంగాళాఖాతంలో పడేసి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ ప్రకారం ధరణి పోర్టల్ ను రద్దుచేసి ఈ సంవత్సరం ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించారు. ముందుగా రాష్ట్రంలో నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా భూభారతి పోర్టల్ అమలుకు శ్రీకారం చుట్టారు. జూన్ 3 నుంచి 20 వరకు అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి వచ్చిన దరఖాస్తులన్నీ వెంటనే ఆన్లైన్లో నమోదు చేశారు. కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చాయి. వాటి పరిష్కారం పై అధికారులు దృష్టి సారించారు. ఉమ్మడి జిల్లాలో భారతి దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. 15 ఆగస్టు నాటికి రైతుల సమస్యల న్నీ పరిష్కరించే దిశగా అధికారులు కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నారు. మండల స్థాయిలో కేటగిరీల వారీగా విభజన చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో ఆగస్టు 15 నాటికి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలు, అన్ని గ్రామాలలో భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. 15 రకాల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఎక్కువగా సర్వే నెంబర్ల మిస్సింగ్, అసైన్డ్ భూములు సమస్య, పెండింగ్ మ్యుటేషన్, ఫౌతి సమస్యల దరఖాస్తులు అధికంగా వచ్చాయి. భూభారతిలో ఆప్షన్స్ సిద్ధం చేసి ఉంచారు. దరఖాస్తుల పరిశీలన పూర్తి కాగానే సమస్యలు పరిష్కా రము కానున్నాయి. అయితే సాదా బైనామాలకు సంబంధించి అంశము హైకోర్టులో పెండింగ్లో ఉంది. దీంతో సాదా బైనామాల సమస్యను పక్కకు పెట్టి మిగిలిన సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సాదా బైనమాలలో హైకోర్టు ఉత్తర్వుల ప్రకార ము చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు. పెద్దపల్లి జిల్లాలో దరఖాస్తులు వచ్చాయి. ఆగస్టు 15 నాటికి అన్ని గ్రామాలలో అధికారులు పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారు. మిగిలిన దరఖాస్తుల ను రైతుల వద్ద ఉన్న భూమి డాక్యుమెంట్లను క్షేత్ర పరిశీలన చేసి పరిష్క రించనున్నారు. చిన్న చిన్న సమస్యలను మండల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో పరిష్కరించి ఆ తర్వాత ఆన్లైన్లో నమోదు చేస్తారు. ఆర్డీవో స్థాయిలో మ్యుటేషన్ ఫౌతి లను పరిష్కరిస్తారు. అంతకంటే పెద్ద సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ల స్థాయిలో పరిశీలిస్తారు. అక్కడ కూడా పరిష్కారం కాకపోతే హైదరాబాద్ సిసిఎల్ కు పంపుతారు. మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రికార్డులను పరిశీలిస్తారు. అందుకు అనుగుణంగా సమస్యలు పరిష్కరిస్తారు. రెవెన్యూ బృందాలు గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరిస్తారు. సాదా బైనామా లకు సంబంధించి సమస్య పరిష్కారానికి కొంత సమయం పడుతుంది. సంవత్సరాల తరబడి భూ సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్న రైతులకు భూభారతితో తెరపడనుంది. భూభారత సదస్సులు ఈనెల 20న ముగిసినట్లు దరఖాస్తుల పరిశీలన ఈనెల 21న ప్రారం భమైనట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపా రు. రాష్ట్రంలో నెల 20 వరకు 32 జిల్లాల్లో భూభారతి రెవెన్యూ సదస్సు లు నిర్వహించినట్లు తెలిపారు. పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతుల కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారత్ చట్టాన్ని తెచ్చామని మం త్రి పేర్కొన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారము చూపించడమే లక్ష్య యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో మూడు విడతలుగా నిర్వహించిన సదస్సుల్లో 8. 58 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో 561 మండలాల్లో 10,239 రెవెన్యూ సదస్సు లు నిర్వహిం చగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి అధికారులతో నిర్వహిం చిన సమీక్ష సమావేశంలో స్పష్టం చేశారు. మూడు విడతల్లో 593 మండ లాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొ న్నారు. ఆగస్టు 15 నాటికి భూ సమస్యలన్నీ పరిష్కరించాలని మంత్రి శ్రీనివాస్రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి.

# రైతు వ్యవసాయ పంప్ సెట్ దొంగతనం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో రైతు బండ శ్రీనివాస్ కు చెందిన వ్యవసాయ బోర్ మోటార్ చోరీ,బోర్ స్టార్టర్, పైపు లైన్ లను శనివారం అర్ధరాత్రి ద్వసం చేసిన సంఘటనలో పలువురు అనుమాని తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ ఆదివారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఎస్.ఐ కిరణ్ కుమార్ కథనం ప్రకారం..ఆత్మకూరు గ్రామా నికి చెందిన బండ శ్రీనివాస్ తన యొక్క వ్యవసాయ భూమిలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి అక్కడ గల వాటర్ పైపు లైన్లను,మూడు రిగ్గు మోటర్ లు, స్టార్టర్స్,వాటి డబ్బాలు, పీజులు,డ్యామేజ్ చేయడంతో పాటు.. 5 హెచ్ పి కుండా మోటార్,స్టార్టర్ దొంగిలించారని బాధిత రైతు పిర్యాదు చేసారన్నారు.కాగా ఈఘటన పై అతనికి పాటిమీద తండా కి చెందిన జరుపుల రవి అనే వ్యక్తి యొక్క వ్యవసాయ భూమిని గతం లో ఫారెస్ట్ వారు స్వాధీనం చేసుకోవడం వల్ల శ్రీనివాస్ పై కక్ష య పెంచుకొని రవి,గుగ్లావత్ రాము, అతని అనుచరులు డ్యామేజ్ చేసి,దొంగతనం చేశారనే అనుమానం కలదని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# మాభూమి మాకు ఇప్పించండి

### సి సి కెమెరాలు పెట్టీ అక్రమనా దారుడు

### భేదిరింపులకు పాల్పడుచున్నారు

### భాదితులు డిమాండ్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని దామెర గ్రామానికిచెందిన చిట్యాల మైసయ తండ్రి పుల్లయ్య గత 15ఏండ్ల క్రితం మృతి చెందగా వారి కుమారులైన చిట్యాల కొమురయ్య .చిట్యాల అశోక్ తండ్రి మృతితో కుమారులు ఆర్థికంగా వెనుకబడగా ఇదే ఆసరాగా తీసుకున్న పెద్ధనాన్న కుమారుడు 223,225,సర్వ నంబర్ లోని వ్యవసాయ భూమి ని కబ్జా చేశారని వారి ఆరోపణ మరియు 15 గ్నుటల ఇంటి స్థలాలలును కూడా స్వంత అవసరాలకు కబ్జా చేసి భూములను అమ్ముకోగా ఇంటి స్థలలను ఆక్రమించుకొని ఆయన మృతి చెందగా ఈమధ్య 1.ఎకర 20 గ్నుటల భూమిని గోపాల్ పూర్ గ్రామ నివాసి రియల్ ఎస్టేట్ వ్యాపారి అయినా హరిప్రసాద్ మోసపూర్వకంగా పేపర్ ను తయ్యారు చేసి వారి పేరు మీదకు కబ్జా చేసారని భాదితులు ఆరోపిస్తూ మాకు న్యాయం చెయ్యాలని స్థానిక పోలీసు స్టేషన్లో భాదితులు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా భాదితులు చిట్యాల కొమురయ్య మరియు అశోక్ మాట్లాడుతూ పూర్వం నుండి మాతాతల తండ్రుల నుండి సర్వెనంబర్ 222,223,225 లో గల ్నబర్లో దున్నుకొని జీవిస్తున్న క్రమములో హరిప్రసాద్ అనే వ్యక్తి మా భూమిని కబ్జా చేశారని ఆవేద చెందుతూ మీడియాతో వివరించారు.

# ఎల్కతుర్తిలో మొబైల్ దొగ్గాలు జేర బద్రం

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో స్థానిక బస్టాండ్ లో నిత్యం కాలేజి విద్యార్థిని విద్యార్థులు రద్దీగా ఉండే బస్టాండ్ లో దొంగలు ఎక్కువగా తయ్యార య్యారని బాధితుడు సదిరం నరేష్ తెలిపారు నా చేతులో ఉన్న ఫోన్ బస్సు ఎక్కే ముందే రెండు సెకండ్లో ద్నొగ్గలు కొట్టేశారని ప్రయాణికులు విద్యార్థులు బస్నాడ్ లో అప్రమత్తంగా ఉండి బస్సు ఎక్కలని బాధితుడు. మీడియతో తెలిపి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# ఆర్ట్స్ కళాశాలలో ప్లాంటేషన్ ప్రోగ్రాం!

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :*

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మిషన్ పరివర్తననాశముక్త భారత్ అభియాన్ఖి సందర్భంగా ఆదివారం ఆర్ట్స్ కళాశాలలో ప్లానిటేషన్ ప్రోగ్రాం జిల్లా సంక్షేమ కార్యాలయం, యాంటీ నార్కోటిక్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ జయంతి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతూల్యతను పెంపొందించడానికి మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ ఎన్ఎసి అధికారులు డాక్టర్ నహీదా, డాక్టర్ స్వామి ఎన్‌సీసీ పదవ, ఎనిమిదవ బెటాలియన్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెద్దమ్మ జాతర బోనాల ఉత్సవంలో గోడవపై ఇరు వర్గాలపై కేసు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలోని మఠం వాడలో బంగారు పెద్దమ్మ తల్లి బోనాల జాతర ఉత్సవంలో ఆదివారం జరిగిన గోడవపై ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే..పట్టణంలోని మఠం వాడలో పెద్దమ్మ జాతర జరుగుతుండగా..జక్కం రమేష్, జక్కం పెద్ద రాజం,జక్కం నడిపి రాజాం,జక్కం పవన్,జక్కం శేఖర్, జక్కం రాము లతో పాటు యామ రాజయ్య,అతని వర్గానికి చెందిన యామ రంజిత్,యామ ప్రకాశ్, యామ మారుతి,యామ గంగాధర్ అనే వారు గొడవ పడి ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్ కి పిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ వచ్చి..పోలీస్ స్టేషన్ ముందు కూడా గొడవ పడగా ఇరువర్గాలు ఇచ్చిన పిర్యాదుల మేరకు పై వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- ■భూ పంచాయతీ విషయంలో కేసు నమోదు
- ■ఆస్పత్రికి తరలింపు..

తంగళ్ళపల్లి ప్రభాతవార్త:





తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశాడు.వివరాల్లోకి వెళితే భూ పంచాయతీ విషయంలో స్టేషన్ లో కేసు నమోదు చేయగా ఎస్సై రామ్మోహన్ ఎదుటనే చీర్లవంచకు చెందిన వీఆర్‌ఏ వేల్పుల కృష్ణ అనే వ్యక్తి పురుగుల మందు అఘైత్యానికి పాల్పడ్డాడు. పురుగుల మందు తాగిన వ్యక్తి కృష్ణను హుటాహుటిన స్టేషన్ నుండి సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాజీ ఎంపిటిసి కుంటయ్య ఆత్మహత్య మరువకముందే భూముల విషయంలో మరో ఘటన జరగడం గమనర్హం.జిల్లాలో ఈ ఘటనతో కలకలం రేగింది...మాకు న్యాయం చేయండి.బాధితులు..తంగళ్ళపల్ల పోలీస్ స్టేషన్లో వీఆర్‌ఏ ఆత్మహత్యాయత్నం ఘటనపై బాధితులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల్పుల కృష్ణ భూ విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అతని నుండి మాకు న్యాయం చేయాలని బాధితులు మీడియా ఎదుట వేడుకున్నారు.అన్యాయంగా భూ విషయంలో మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అతనిపై గతంలో కూడా భూ విషయంలో కేసు నమోదు కాబడి కోర్టు పరిధిలో వివాదం నడుస్తుందన్నారు.వేల్పుల కృష్ణ చేసిన ఆరోపణలు నిజం కాదని మీడియాకు వారు తెలిపారు.

# పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :*

మణుగూరు మండల కేంద్రంలో కోడిపుంజులవాగు పూడికతీత పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనులను రూ.60లక్షల వ్యయంతో చేపట్టినట్లు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతంగా పూర్తిచేయాలని అన్నారు. వర్షాలు రాకముందే పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని, ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలన్నారు.




# పిల్లర్ గుంతలో పడి వ్యక్తి మృతి

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం గర్శకుర్తి గ్రామం లో ఆదివారం రోజున ఉదయం 7 గంటల సమయంలో చిగురుమామిడి మండలం గ్రామానికి చెందిన చెరుకు వెంకటయ్య ఘర్షకుర్తి గ్రామం లో దుర్గమ్మ పూజా నిర్వహిం చడానికి వచ్చి పూజ కార్యక్రమం పూర్తిచేసుకుని తన ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ఘర్షకుర్తి పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డుపై అదుపుతప్పి కొత్తగా నిర్మిస్తున్న ఇంటి పిల్లర్ గుంతలో పడి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్ ఐ బీ వంశీకృష్ణ తెలిపారు.

# గుండెపోటుతో ముంబాయిలో యువకుడి మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఉపాధి నిమిత్తం ముంబాయి కి వలస వెళ్ళిన యువకుడు గుండె పోటుతో మృతి చెందిన ఘటన గొల్లపల్లి మండల కేంద్రం లో చోటు చేసుకుంది. గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎనగందుల వెంకటేష్ (35)ముంబాయిలో కుటుంబంతో జీవనం కోన సాగిస్తున్నాడు. శనివారం ఉదయం అకస్మాత్తుగా గుండెలో నొప్పి రావటం తో అక్కడి కక్కడే కుప్పకులాడు కుటుంబ సభ్యులు ఆసుకత్రికి తరలించే సరికి మృతి చెందారని డాక్టర్లు తెలిపారు. ఆయనకు బార్య గౌతమి,కుమార్తె ఆద్య ఉన్నారు.ఆదివారం గొల్లపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు.ఉన్న ఊరిలో ఉపాధి లేకపోవటం వల్ల ముంబాయికి వలస వెళ్లాడని ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కోరుట్లలో అర్ధరాత్రి ఇద్దరు యువకులపై దాడి

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఇద్దరు యువకులపై దాడి చేసిన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై రామచంద్రం వివరాల ప్రకారం స్థానిక గంగంపేటలో నివాసం ఉంటున్న బన్నీ, హైమద్ బస్టాండ్ నుండి ఇంటికి వెళుతున్నారు. అదే సమయంలో వారికి తెలిసిన మాదాపూర్ కాలానికి చెందిన షాదాబు, లడ్డు అనే యువకులు అకారణంగా దాడికి తెగబడ్డారు. తమ దగ్గర వున్న గొలుసు, చేతి కడియంతో హైమద్, బన్నీ పై దాడి చేసి గాయపరిచారు. తలకు గాయాలైన ఇద్దరిని గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ యువకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# నూతన జిల్లా కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త*

జయశంకర్ జిల్లా భూపాలపల్లి కెమిస్ట్ !!డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు చెల్పూరు లో జరిగినవి. ఈయొక్క ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా తౌటం ప్రభాకర్ (భూపాలపల్లి) అధ్యక్షుడుగా వంగర శ్రీనివాస్ (భూపాలపల్లి), జనరల్ సెక్రటరీగా పీచర రామకృష్ణ రావు (గారెపెల్లి), కోశాధికారిగా బండారి రమేష్ (భూపాలపల్లి) 2025 నుండి 2028 వరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగాయి.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

### ఆదర్శలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*







మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యోగ సాధకులతో కలిసి యోగా ఆసనాలు, మెడిటేషన్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను అందిస్తుందన్నారు. ప్రతిరోజూ యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక మరియు మానసిక ధైర్యాన్ని పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగాను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో ముందుకెళ్లాలని అన్నారు. క్రమశిక్షణతో ఉంటూ ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ యోగా ఆసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, నాయకులు, యోగ సాధకులు కుమార్, వనిత, రవీందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా జిల్లెల శంకర్

*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*



కాటారం మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడి ఎన్నిక ఆదివారం 50 సభ్యుల సమక్షంలో జిల్లెల శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, ఈ ఎన్నికకు సహకరించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ట్రాలీ ఆటో యూనియన్ సమస్యల కొరకు, యూనిట్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని శంకర్ చెప్పారు. కార్యక్రమం లో ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

*కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:*



జూన్23వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## టోల్ గేట్ నుండి గారేపల్లి వరకు బైక్ ర్యాలీ

### కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని బస్వాపూర్ టోల్ గెట్ నుండి గారేపల్లి కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నేడు ఉదయం 11 గంటలకుతెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరులు, ఇటీవతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ..దుద్దిళ్ళ శ్రీనుబాబు కాటారం మండలానికి మొట్టమొదటిసారి విచ్చేయుచున్న సందర్భంగాబస్వాపూర్ టోల్ గేట్(మేడిపల్లి) వద్శ్రీనుబాబుని ఘనంగా రిసీవ్ చేసుకొనిఅక్కడి నుండి గారెపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కావున కార్యక్రమాన్ని కాటారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగల నాయకులు, మహిళా సోదరిమనులు, మైనార్టీ సోదరులు, యూత్ నాయకులు అందరు బైకులతో పాల్గొని ఈ కార్యక్రమంని విజవంతం చేయవలసిందిగా ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## గెల్లు శ్రీనివాస్ ను కలిసిన జూపెల్లి దుర్గాప్రసాద్

*పాల్వంచ టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*

బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ టూరిజం శాఖ మాజీ చైర్మన్ శ్రీ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్వీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ అనంతరం బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం బలోపేతం చేయాలని విద్యార్థుల తరఫున బలంగా నిలబడాలని రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపై పోరాడే అంశాలపై తీసుకోబోయే కార్యచరణ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు విద్యార్థి నాయకుల సమస్యలు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరేవరకు విద్యార్థుల తరఫున పోరాడుతూనే ఉంటామని ప్రతి ఒక్క విద్యార్థికి అండగా ఉంటామని తెలియజేశారు.



# “స్ఫూర్తినిచ్చినసండే బ్రిక్స్ ఛాలెంజ్”

### - ఐక్యతతో విజయవంతం

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించిన “సండే బ్రిక్స్ ఛాలెంజ్” విజయవంతంగా సాగింది. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.బ్రిక్స్ ఛాంపియన్ కొరకు పోటా పోటీగా ముందుకొచ్చిన యువ తవారి ఉత్సాహంతో అందరినీ ఛాంపియన్స్‌గా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గుర్తించారు. ఈ సెషన్ ప్రారంభానికి ముందే పోటీకి అవసరమైన మిషన్లు, మట్టి, ఇసుక, సిమెంట్, నీరు, నీడ, తాగునీటి



ఏర్పాట్లతో సహా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయబడ్డాయి. పోటీలో పాల్గొనేవారికి అవీ సులభంగా అందేలా ప్లాన్ చేయడమైంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా క్రమబద్ధంగా చేపట్టబడింది. ఫారమ్ నింపడం, సమూహాలుగా విభజించడం మొదలైన ప్రక్రియలు సజావుగా సాగాయి.ఆరుగురు చొప్పున గుంపులు ఏర్పడి, ఏడు మిషన్లపై 168 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఒక్కో మిషన్ దగ్గర ఒక దీశిలీ/ఉద్యోగిని ఇన్‌చార్జ్‌గా నియమించి వారిని మార్గనిర్దేశనం చేస్తూ, సాంకేతిక సహకారం అందించారు. వారు తమ జట్లను ప్రోత్సహిస్తూ, మిశ్రమం తయారీ, బ్రిక్స్ రూపొందించడంలో సహకరించారు. ఇది ప్రతి బృందంలోని సభ్యుల్లో టీం వర్క్, ఐక్యత, ఉత్సాహాన్ని పెంచింది. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలిస్తూ ఎలా చేస్తున్నారు? ఇంకా మెరుగుగా ఎలా చేయాలో” సూచనలు ఇచ్చారు. ప్రాక్టికల్‌గా కూడా పాల్గొని, యువతలో మరింత స్ఫూర్తిని నింపారు. దీనికి బెంగుళూరు నుంచి వచ్చిన సీఎస్ఈబీ నిపుణులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు.చివరగా పోటీలో పాల్గొన్న వారందరినీ విజేతలుగా ప్రకటిస్తూ టీ షర్ట్లు, క్యాప్‌లు కలెక్టర్ అందజేశారు. ఇలాంటి వినూత్నమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆనందాన్ని సంతృప్తిని వ్యక్తం చేశారు.

**- కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులూ వర్క్‌షాప్‌లో నైపుణ్యాలను ఆకళింపు చేసుకున్నారు...**

రెండవ సెషన్‌లో జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుండి సుమారు 300 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మెప్మా బృందాలు, ఐకెపి సీసీలు, ఏపీఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు. బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణుడు సుధాకర్ రెడ్డి గారు వివిధ రకాల మట్టికి తగిన నిష్పత్తిలో ఇసుక, సిమెంట్, సున్నం, నీరు కలపడం ఎలా అన్న విషయాన్ని సవివరంగా వివరిస్తూ ప్రత్యేకంగా జిల్లాలో లభించే మట్టులకు ఏ మోతాదులు సరిపోతాయో వివరించారు. వారు ప్రతి సందేహానికి సున్నితంగా, ఆచరణాత్మకంగా సమాధానాలు అందించారు. ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు ఈ టెక్నిక్‌ను అర్థం చేసుకుని, స్వయంగా మిశ్రమం తయారు చేసి బ్రిక్స్ తయారుచేయడం ద్వారా నైపుణ్యం సాధించారు. వారు కూడా ప్రాక్టికల్ గా బ్రిక్స్ తయారు చేసి వారి సందేహాలను ప్రాక్టికల్ గా తీర్చుకోవడం వలన జిల్లాలోని ప్రతి ప్రాంతంలో అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. ఈ సెషన్‌లోనూ కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ప్రోత్సహించారు. అనంతరం ఈ రెండు సెషన్లు పూర్తిగా విజయవంతంగా పూర్తి కావడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు, విద్యాశాఖ, దీశిదీతి, మెప్మా బృందాలు, మున్సిపాలిటీ సిబ్బంది, ఉద్యోగులు మరియు స్వయం సహాయక బృందాల ఐక్యత, సమన్వయం వలన ఈ వినూత్న కార్యక్రమం ప్రజలలో నూతన శక్తిని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన అవగాహనతో పాఠశాలల ప్రహరీ గోడలు, వంటగదులు, మూత్రశాలలు వంటి అవసరాలను తక్కువ ఖర్చుతో, పర్యావరణ హితంగా తీర్చవచ్చని స్పష్టంచేశారు.



# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణానికి చెందిన రెవెల్ల రవీందర్ గౌడ్ ఇజ్రాయిల్ దేశంలో గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ముఖ్యమంత్రి దృష్టికి,ఎన్నారై అడ్వైజరీ కమిటీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది,ఇజ్రాయిలో లో భారత దేశ ఎంబసీ అధికారులతో మాట్లాడడం జరిగింది అని మృత దేహం రప్పించడానికి తన వంతుగా కృషి చేస్తామని అన్నారు.జగిత్యాల పట్టణ 6వ వార్డు కు చెందిన పాత అంజయ్య గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అంతర్గం గ్రామానికి చెందిన బత్తినీ నీలయ్య జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునీ, మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ వైద్యులతో మాట్లాడి కరీంనగర్ పంపించారు



ఎమ్మెల్యే.వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,యూత్ నాయకులు బొంగానీ పవన్ గౌడ్,నాగుల శ్రీనివాస్,శేఖర్, కాసరపు ప్రసాద్ గౌడ్,కల్యాణ్,శశి,నర్సా రెడ్డి,తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించటం సరికాదు

**◆డిటిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి**

**◆ఇది విద్యారంగ తిరోగమన చర్య**

**◆ఉత్తర్వులు నిలిపివేయాలి : డిటిఎఫ్ డిమాండ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ఉపాధ్యాయులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించటం సరికాదు అని డి టి ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి పేర్కొన్నారు డిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి అధ్యక్షతన గర్ల్స్ హై స్కూల్ జగిత్యాలలో జరిగినది ఇట్టి సమావేశంలో పలు విద్యారంగ సమస్యల గురించి చర్చించడం జరిగింది. రాష్ట్రంలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించడం సరికాదని ఇది విద్యారంగ తిరోగమన చర్యయని, మరింత విద్యారంగా సంక్షోభానికి దారితీస్తుందని వెంటనే ఈ ఉత్తర్వులను విరమించుకోవాలని ..డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తి.నరేందర్ డిమాండ్ చేచారు. 629 మండలాలు 1, 817 క్లస్టర్ల పరిధిలో ఉన్న 24,146 పాఠశాలలను తనిఖీ చేయడానికి పది సంవత్సరాలు అనుభవం ఉన్న సుమారు రెండువేలకుపైగా ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించి ప్రతి సంవత్సరం, విద్యా సంవత్సరం పొడవునా వారిని తనిఖీ బాధ్యతలలో ఉంచడంవల్ల ,వారు సేవలందిస్తున్న ఆయా పాఠశాలలలో బోధన స్తంభించిపోతుందని ఫలితంగా విద్యా




ప్రమాణాలు కుంటు పడతాయని అన్నారు. ఒకవైపు ప్రభుత్వం రాష్ట్రమంతా అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాలకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమైన చర్యగా పేర్కొన్నారు. కామన్ సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి పూర్తిస్థాయి మండల విద్యాధికారులను, ఉప విద్యాశాఖ అధికారులను, జిల్లా విద్యాశాఖాధికారులను నియమించి పాఠశాలల పర్యవేక్షణ కొనసాగించాలని , తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిస్తూ విద్యా అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఇప్పటికే పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ ఖాళీలు ఉండడంవల్ల బోధన స్తంభించిపోతున్నదని వెంటనే డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి తి.నరేందర్,ఉపాధ్యక్షులు దాశెట్టి రవీందర్ రెడ్డి ఇంద్రాల రామేశ్వర్ కార్యదర్శులు నీలం సంపత్,మొగిలి గంగరాజు, గట్ల సంతోష్, గడప రాజేందర్, పాల్గొన్నారు.

# పోషణ ఇలా పొందొచ్చు..!

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

తమను తాము పోషించుకోలేని పరిస్థితులు ఉండి పోషించాల్సిన వ్యక్తులు నిరక్ష ్యం వహించినప్పుడు భార్య తమ భర్త నుంచి ,తల్లిదండ్రులు తమ సంతానం నుంచి ,పిల్లలు వారి తండ్రి దగ్గర నుంచి భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)2023 సెక్షన్ 144 ప్రకారం పోషణ(మనోవర్తి)పొందవచ్చునని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు.భర్త ఉండగా మరొకరితో వివా ాతర సంబంధం పెట్టుకున్న భార్య,కారణం లేకుండా భర్తతో జీవించకుంటే, ఇష్టపూర్వకంగా విడాకులు తీసుకున్నవారు అనర్హులు. ..దరఖాస్తు ఇలా..సెక్షన్ 144 బీఎన్ఎస్ఎస్ ప్రకారం ఫ్యామిలీ కోర్టులో కానీ సంబం ధించిన మేజిస్ట్రేట్ కోర్టులో కానీ న్యాయవాది సహాయంతో పిటిషన్ దాఖలు చేసుకోవాలి.ఫిర్యాదు పరిశీలించిన న్యాయస్థానం అవసరమున్నవారికి తగిన పోషణ నిర్ణయించి నెలనెలా మనోవర్తి ఇవ్వాల్సిందిగా తీర్పు ఇవ్వొచ్చు.తీర్పు అమలుచేయనివారికి జైలు శిక్ష విధించవచ్చు. పోషించాల్సినవారు నిరక్ష ్యం వహించినా,పోషణకు తిరస్కరించినా వారు అనాథలుగా మారకూడదనే ఉద్దేశ్యంతో బీఎన్ఎస్ఎస్ లో ఈ సెక్షన్ తీసుకు రావడం జరిగిందని, ఆర్థికావసరాల కోసం పోషణ కోరడం మహిళలు, పిల్లలు,తల్లిదండ్రులకు ఉన్న చట్టపరమైన హక్కు అని హరి ఆశోక్ కుమార్ సమాచారార్థం వివరించారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

*పాల్వంచ టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అన్నప్రాసనలు, బోనాలు సమర్పించుకున్నారు. క్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావులు పర్యవేక్షించారు.

# బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :*

కాంగ్రెస్పార్టీ తన మేనిఫెస్టోలో హామీఇచ్చిన మేరకు ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా బిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థుల పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ సాధనకై బీసీ జాక్ నాయకులు దారబోయిన సతీష్ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు నందు జరిగిన బీసీల సత్యాగ్రహ దీక్షను ఉద్దేశించి డాక్టర్ శేషు మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు చెల్లించే ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు పెట్టి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఆహామీని అమలు చేయకుండా బీసీ విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించినారు. ఎంసెట్ లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజు చెల్లించకుండా కేవలం 35వేల రూపాయల ఫీజులు మాత్రమే చెల్లించటం వలన బీసీ విద్యార్థులకి ఫీజులు చెల్లించటం ఆర్థిక భారంగా మారి ప్రొఫెషనల్ సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని అభిప్రాయపడినారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవ విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న సందర్భంలోనైనా ప్రభుత్వం హామీ మేరకు ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ నాయకులు నూతనకంటి ఆనందం మాట్లాడుతూ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300నుండి 800కి పెంచే ప్రతిపాదనలకి సంబంధించిన ఫైల్ గత పది నెలలుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో అనుమతి కోసం ఎదురుచూస్తున్నా ముఖ్యమంత్రి ఆ ఫైల్ పై సంతకం పెట్టకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తూ తరచూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

## జగిత్యాల వార్త

# రజక సంఘం అధ్యక్షుడిగా గుండారపు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా సట్ట శ్రీనివాస్

**◆జగిత్యాలలో రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా గుండారపు రవీందర్, ఉపాధ్యక్షుడిగా మరిపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా సట్ట శ్రీనివాస్, కోశాధికారిగా మతులపురం మహేష్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన పదవులు చేపట్టిన వారికి సంఘ సభ్యులు, నాయకులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో సంఘ నాయకులు, సీనియర్ సభ్యులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ అభివృద్ధి, సామాజిక సంక్షేమం దిశగా కలిసికట్టుగా పని చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.


# పోషణ ఇలా పొందొచ్చు..!

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

తమను తాము పోషించుకోలేని పరిస్థితులు ఉండి పోషించాల్సిన వ్యక్తులు నిరక్ష ్యం వహించినప్పుడు భార్య తమ భర్త నుంచి ,తల్లిదండ్రులు తమ సంతానం నుంచి ,పిల్లలు వారి తండ్రి దగ్గర నుంచి భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)2023 సెక్షన్ 144 ప్రకారం పోషణ(మనోవర్తి)పొందవచ్చునని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు.భర్త ఉండగా మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకున్న భార్య,కారణం లేకుండా భర్తతో జీవించకుంటే,ఇష్టపూర్వకంగా విడాకులు తీసుకున్నవారు అనర్హులు. ..దరఖాస్తు ఇలా..సెక్షన్ 144 బీఎన్ఎస్ఎస్ ప్రకారం ఫ్యామిలీ కోర్టులో కానీ సంబంధించిన మేజిస్ట్రేట్ కోర్టులో కానీ న్యాయవాది సహాయంతో పిటిషన్ దాఖలు చేసుకోవాలి.ఫిర్యాదు పరిశీలించిన న్యాయస్థానం అవసరమున్నవారికి తగిన పోషణ నిర్ణయించి నెలనెలా మనోవర్తి ఇవ్వాల్సిందిగా తీర్పు ఇవ్వొచ్చు.తీర్పు అమలుచేయనివారికి జైలు శిక్ష విధించవచ్చు. పోషించాల్సినవారు నిరక్ష ్యం వహించినా,పోషణకు తిరస్కరించినా వారు అనాథలుగా మారకూడదనే ఉద్దేశ్యంతో బీఎన్ఎస్ఎస్ లో ఈ సెక్షన్ తీసుకు రావడం జరిగిందని,ఆర్థికావసరాల కోసం పోషణ కోరడం మహిళలు,పిల్లలు,తల్లిదండ్రులకు ఉన్న చట్టపరమైన హక్కు అని హరి ఆశోక్ కుమార్ సమాచారార్థం వివరించారు.


# పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన సీతక్క

*కొత్తగూడెం టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*

రామవరం ప్రాంతానికి చెందిన వెంపటి ఉప్పలయ్య, పతంగి రాజారాం ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం వారి దశదినకర్మ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపుసీతాలక్ష్మీ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. కన్నీటి పర్యంతమవుతున్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, లక్కి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా జరిగిన పట్టించుకోని అధికారులు

### ఉన్నత అధికారులు ఆదేశిస్తేనే చర్యలా ?

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల పరిధిలో అక్రమంగా మట్టి, ఇసుక రవాణా నిత్యం జరుగుతున్నాయి. వాటితో పాటు మొరం అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలో విఫలమయ్యారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందుకు నిదర్శనం గత రెండు రోజుల క్రితం మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ అక్రమ మొరం తరలిస్తున్న ట్రాక్టర్లు కనిపించడంతో కలెక్టర్ చూడాలని ఆదేశించినట్లు సమాచారం. దీంతో మండల రెవిన్యూ అధికారులు వాటిని పట్టుకొని జరిమానా విధించినట్లు తెలిసింది. నిత్యం మండలంలో అక్రమ రవాణా జరుగుతున్న వాటిపై దృష్టి ఎందుకు పెట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో విచ్చలవిడిగా ఇసుక రవాణా అక్రమంగా జరుగుతున్నా కూడా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారి దృష్టికి వెళ్ళి వారు ఆదేశిస్తేనే మండల స్థాయి అధికారులు



పట్టించుకుంటారా అనే ప్రశ్న ప్రజల్లో నెలకొంది. ఏదిఏమైనా ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు దృష్టి సారించి అక్రమంగా తరలిస్తున్న ఇసుక, మొరం, మట్టి వాటిపై నిఘా ఉంచి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మెట్‌పల్లి వార్త

## ఎంపీ అరవింద్ సమక్షంలో బిజెపిలో చేరిన మున్నూరు కాపు సభ్యులు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో,నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో నిజామాబాద్ లో వేంపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యులు సుమారు 50 మంది ఆదివారం బీజేపీ లో చేరారు.ఈ సందర్భంగా వేంపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘ సభ్యులు పలు సమస్యలను ఎంపీ కి విన్నవించగా..పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఎంఐఎంను కోరుట్లలో బలోపేతానికి కృషి చేద్దాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ఎంఐఎం పార్టీని కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా, సంస్థాగతంగా మరింత రెట్టింపుగా బలోపేతం చేద్దామని కోరుట్ల, మెట్పల్లి బల్దియాలో మజ్లిస్ జెండా ఎగురవేయడానికి యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా కంకణం కట్టుకొని ముందుకు రావాలని ఎంఐఎం కోరుట్ల పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం కోరుట్ల పట్టణానికి చెందిన 40 మంది యువకులు ఎంఐఎం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎంఐఎం కండువాలు కప్పి అబ్దుల్ రఫీ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా ఎంఐఎం పార్టీ ఏ రాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా అత్యధిక స్థానాల్లో పోటీ చేయబోతుందని, కనీసం 8నుంచి 10 స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామన్నారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే నిర్ణయాత్మక శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని నిర్మాణ పరంగా సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు

◆ టీపీసీసీ నాయకులు విజయ్ ఆజాద్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



నియోజకవర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేయడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం అని టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ పేర్కొన్నారు.పట్టణంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణా నికి కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు.ఈసందర్భంగా విజయ్ ఆజాద్ మాట్లాడుతూ..గతంలో మెట్పల్లి నియోజకవర్గంలో అత్యధికంగా ఇండ్లు ఇచ్చిన ఘనత కొమిరెడ్డి రాములు గారిదేనని అని,మళ్ళీ ఇప్పుడు ఇంత భారీ ఎత్తున ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు కొమిరెడ్డి శేఖ, వార్డు ఆఫీసర్ ప్రేమలత,వార్డు యూత్ కాంగ్రెస్ ఇంచార్జి మోర్తాడ్ మనోజ్,ఏశాల శేఖర్,కడెం హేమ,నర్సింలు గౌడ్,కమలమ్మ,ఎండి మొదిన్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని ఐలాపూర్ రోడ్ల గల శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ సందర్భంగా కుల సంఘ సభ్యులు ఇంటికో బోనం చొప్పున పెద్ద ఎత్తున బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి పెద్దమ్మ తల్లికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఎదుట పోతరాజుల విన్యాసాలు, శివ శక్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## నూతన కమిటీ సభ్యులకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని అల్లమ్మయ్య గుట్ట ప్రాంతంలో నూతనంగా ఏర్పడిన అల్లమయ్య గుట్ట వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను కోరుట్ల ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎండి. అన్సార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షబ్బీర్ మాట్లాడుతూ అల్లమయ్య గుట్ట పరిసర ప్రాంతాలలో చేసి అసోసియేషన్ ఏర్పాటుచేసి ఆ ప్రాంతంలో సామాజిక కార్యక్రమాలు చేపడతామన్నారు. కమిటీ న్యాయ సలహాదారుగా పసియుద్దీన్, ఉపాధ్యక్షులు రహీంపాషా, సెక్రటరీ అన్వర్, జనరల్ సెక్రటరీ అహ్మద్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ ముఖీద్, క్యాషియర్ రియాజ్, ఖురేషి, సోయబ్, వాజీద్, కార్యవర్గ సభ్యులుగా పసి, సుమేర్, ఆసిఫ్, సాజిద్, సల్మాన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నాటి సాంప్రదాయాన్ని గుర్తు చేసిన గిరిజన బాలబాలికలు

సంగెం, జూన్ 22, ప్రభాతవార్త

పూర్వకాలం నాటి సాంప్రదాయాన్ని గుర్తు చేసిన బాలబాలికలు వివరాల్లోకి వెళితే పూర్వకాలం నాటి వ్యవసాయ పనిముట్లు కాని నాటి వ్యవసాయం కాని ఆటపాటలు వివిధ రంగాల కళాసంప్రదాయాలు మరెన్నో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆయా కులమతాల సాంప్రదాయాలలో ఇందులో కొన్ని సాంప్రదాయాలు కనుమరుగు అవుతూ వస్తున్నాయి. నాటి సాంప్రదాయాల్లో భాగంగా పూర్వీకులు గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగించే కప్పతల్లి ఆట నాడు ఈ కప్పతల్లి ఆటను ఎందుకు ఆడుకునేవారంటే వర్షాలు కురియని ఎడల కరువు కాటకాలు ముంచుకున్న తరుణంలో పొలాల్లో వేసిన విత్తనాలు వర్షాలు లేక ఎండిపోతున్న తరుణంలో నాడు గ్రామీణ ప్రాంతాల రైతు కుటుంబాలు అల్లాడి పోతున్న సమయంలో చిన్నపిల్లలచే కప్పతల్లి ఆట ఆడించే విధాన పరంగ ఒక రోకలి బండ మధ్యలో ఒక తెల్లని కొత్త వస్త్రంలో కప్పని కట్టి దానికి వేప ఆకులు కట్టి గ్రామని వీదుల గుండా తిరుగుతూ బొడ్రాయి దేవతలకు, శివాలయంలో గల లింగాలకు బిందెలతో జలార్చన చేసేవారు. అదేవిధిగా చిన్నపిల్లలతో జాలువారే బండపై బండపాషం పోసి వారిపై నాలికతో అద్దించేవారు. పెద్దవారైతే మహిళలు, పురుషలతో కలిసి మధ్యలో నీళ్ల బిందెపెట్టి అదులో వేపకొమ్మలు పెట్టి పసుపు కుంకుమలు చల్లి వర్షాలు కురియాలని సకల దేవతల పేర్లతో వర్ణించుకుంటూ పాటలు పడుతూ ఉయాల ఆటలు ఆడేవారు. ఈ సాంప్రదాయంలోనే భాగంలో వరంగల్ జిల్లా సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి రెవిన్యూ పరిధిలో గల సోమ్లాతండా గ్రామంలో కనుమరుగు అవుతున్న కప్పతల్లి ఆట సాంప్రదాయాన్ని గుర్తు చేయాలనే నేపథ్యంతోనే సోమ్లాతండా రైతులు చిన్నపిల్లలతో వర్షాలు కురియాలని వారిచే ఆదివారం రోజున గిరిజన సాంప్రదాయంలో భాగంగా చిన్న బాలికల నెత్తిలో గవ్వల జాడి కప్పి వాటిపై నీళ్ల బిందెలు ఎత్తుకొని బాలురతో పొడవైన కర్ర మధ్యలో తెల్లని వస్త్రంలో కప్పని అమర్చి దాని చుట్టు వేప కొమ్మలను కట్టి వారిచే సోమ్లాతండా నుంచి తీగరాజుపల్లి ఎన్టీఆర్ చౌరస్తా వరకు డప్పు చప్పుళ్లతో ఉల్లాసంగా కప్పతల్లి ఆటలు నిర్వహించారు. ఈ కప్పతల్లి ఆటను నాటి పూర్వీకులు మంత్ర ముగ్ధులను చేసి నాటి సాంప్రదాయాన్ని నేటి తరానికి గుర్తు చేయడంతో ఈ ఆటను చూసే వారికి ఆశ్చర్య చిక్కులను కనబర్చింది.

# అక్రమంగా వీర్నపల్లి మండలం దాటి పోతున్న ఇసుక

## పట్టించుకొని రెవిన్యూ అధికారులు

,,వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండల ప్రజల అవసరాలకు, ప్రభుత్వ నిర్మాణాలకు ఇసుక అవసరం పడితే ఎక్కడికి వెళ్లాలో తెలియని అయోమాయ పరిస్థితిలో మండల ప్రజలు ఉన్నారు మండల రెవిన్యూ అధికారుల పుణ్యమా అని మన మండల ఇసుక మాచారెడ్డి మండల గ్రామాలకు,సిరికొండ మండల గ్రామాలకు అలాగె కోనరావుపేట మండల గ్రామాలకు సైతం వీర్నపల్లి మండలానికి చెందిన ట్రాక్టర్లతో అక్రమంగా మండల అవసరాలను ప్రక్కన పెట్టి అధిక ధరలకు ఇసుక తరలిస్తున్న మండల రెవిన్యూ అధికారులు గాని, పోలీసులు కానీ ఎవ్వరు కూడా ఏమి చేయలేక పోతున్నారు ప్రస్తుతం మండలంలో ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు అత్యధికంగా అవసరం ఉంటుంది ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక విషయంలో సహకరిస్తుంటే మండల అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు ప్రక్క మండలాలకు ఇసుక రవాణా చేస్తే అధికారులు చూస్తూ ఊరుకుంటారా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ట్రాక్టర్ యజమానులు మండలంలోని ఏదో ఒక్క గ్రామానికి అవసరం పేరా డిడి



తీసి వేరే మండలాలకు రవాణా చేస్తున్న పట్టించు కోవడం లేక పోవడంతో ఇదంతా అధికారులకు తెలిసే జరుగుతున్నట్టు ప్రజలు అనుకుంటున్నారు,గర్జన పల్లి ఇసుక రిచ్ వద్ద ఉన్న రెవిన్యూ సిబ్బంది కూడా అదనపు ట్రిప్పులకు ట్రాక్టర్ యాజమానులకు సహకరిస్తున్నారని సమాచారం ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు, ట్రాక్టర్ యజమానులు మండల అవసరాలకు అనుగుణంగా ఇసుక రవాణా చేయాలనీ ప్రక్క మండలాలకు ఇసుక రవాణా జరుగకుండా చూస్తు మండల అభివృద్ధికి తోడ్పాడాలని మండల ప్రజలు కోరుతున్నారు

## మార్కెట్ యార్డ్ చైర్మన్ పర్సన్ గా కూర్చున్న భవనం నేను చేసిన అభివృద్ధి

### సిరిసిల్ల పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల అభివృద్ధి గత పది సంవత్సరాల ముందు పది సంవత్సరాలలో ఎంత అభివృద్ధి జరిగిందో చూడాలని సిరిసిల్ల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో చక్రపాణి మాట్లాడుతూ మార్కెట్ చైర్పర్సన్ హోదాలో కూర్చుంటున్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కేటీఆర్ నాయకత్వంలో మార్కెట్ యార్డ్ గత చైర్మాన్ గా అభివృద్ధి చేసిందేనని అన్నారు. సిరిసిల్ల పట్టణాన్ని అన్ని వార్డులను అభివృద్ధి పదంలో చేయడం జరిగిందన్నారు మూడో వార్డులో ఎన్నో నిధులు తో అభివృద్ధిని చేశామన్నారు. క్రీడా ప్రాంగణాలలో నిర్మించకుండా 30 లక్షల నిధులు ఏ విధంగా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. క్రీడా ప్రాంగణాలు నిర్మాణాల ప్రారంభం కాలేదు అన్నారు. సిరిసిల్ల అభివృద్ధిలో తట్టెడు మట్టి




తీయలేదు అన్నారు కానీ సిరిసిల్ల కలెక్టరేట్, మార్కెట్ యార్డ్ మెడికల్ కాలేజ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలను చూడాలని అన్నారు. చదువు ఉన్న సంస్కారంతో మాట్లాడడం నేర్చుకోవాలని అన్నారు. చదువు లేదని ఎద్దేవా చేయడం కాదని చదువు సంస్కారంతో మాట్లాడటం నేర్చుకోవాలన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ గా ఓడిపోయి ఐదు సంవత్సరాలు ఇంట్లోనే కూర్చొని వార్డు సమస్యలు తెలుసుకోలేని నాయకురాలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ గా చైర్పర్సన్ గా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరికనేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సుంకపాటి మనోజ్, శ్రీనివాస్ , ఎల్లయ్య, మ్యాన రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ 2 డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్

జూన్ 22, ప్రభాతవార్త,



హన్మకొండ టౌన్ :శనివారం సాయంత్రం ఆర్టీసీ వరంగల్ 2 డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను పాల్గొన్నారు. సందర్భాన్ని పురస్కరించుకొని డి. విజయభాను మాట్లాడుతూ కార్పొరేషన్ ముందుకెళ్లాలంటే విధులకు ఆబ్సెంట్ కాకుండా ఉండాలని, ఎటువంటి యాక్సిడెంట్లు జరగకుండా చూసుకోవాలని, మంచి ఆరోగ్యాన్ని ఫిట్ గా ఉంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ జాగ్రత్తగా డ్యూటీ చేసుకొని మన రీజియన్ ను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని అన్నారు. అలాగే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ౣ పథకం చిత్తశుద్ధి అమలు చేయాలని, మహాలక్ష్మి ౣ పథకం ఆర్టిసికి వరమని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని, ప్రతి ఒక్కరూ అవార్డు అందుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. అవార్డులు అందుకున్న వారిలో మొత్తం 14 మంది కండక్టర్లు, 6 గురు హైర్ బస్ డ్రైవర్లు, ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్లు, ముగ్గురు జేబీఎం డ్రైవర్లు, ఒకరు శ్రామిక్ , ఒకరు మెకానిక్, లు అవార్డు అందుకున్న వారిలో ఉన్నారు. జేబీఎం డ్రైవర్లను శాలువాలతో సన్మానించగా మిగిలిన అవార్డు అందుకున్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలు రీజినల్ మేనేజర్ డి విజయభాను చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వి జోత్స్నా, అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఆర్ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, జేబీఎం విద్యుత్ బస్సుల మేనేజర్ వేణుమాధవ్ , డి ఎం ఆఫీస్ సూపరిండెంట్ సురేష్, సేఫ్టీ వార్డెన్ ఎస్ బి రావు, డిఐ స్వామి, ఏడీసీలు , కంట్రోలర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ అమ్మవారికి కోటి రూపాయలతో రథంఆలయ పాలకమండలి తీర్మానం

జూన్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తేది: 26062025 గురువారం నుండి 15 రోజుల పాటు జరుపబడే శాకంభరీ నవరాత్ర మహోత్సవముల ఏర్పాట్ల గురించి చర్చించడానికి సమావేశమైన ఆలయ పాలక మండలి (ధర్మకర్తల మండలి) కంచి కామాక్షి , అమ్మవారి రథాన్ని పోలిన రథాన్ని భద్రకాళీ అమ్మవారికి ఒక కోటి రూపాయలతో తయారుచేయించడానికి తీర్మానించింది. అమ్మవారి గుడి చుట్టూ మాడవీధులు నిర్మాణం పూర్తవుతున్నందున ఇకపై అమ్మవారికి జరిపే వాహన సేవలు, రథ సేవ ఇత్యాదులు మాడవీధుల గుండానే జరుపుతారు. ఇప్పటి వరకు ఆలయానికి మాడవీధులు లేనందున ప్రదిక్షి ణ ప్రాకారంలోనే ఈ సేవలు నిర్వహించబడుతున్నాయి. ఇకపై అన్ని సేవలు మాడవీధుల గుండానే జరుపబడతాయి. ఈ దిశలో భాగంగా వాహన సేవలు జరుపడానికి రథోత్సవం జరుపడానికి పెద్ద రథం కంచికామాక్షమ్మ రథాన్ని పోలిన రథం జగము శాస్త్రం ప్రకారం రథం చేయడానికి చర్చించగా దాదాపు కోటి రూపాయలు ఈ రథానికి ఖర్చవుతుందని శ్రీవర్ధితాదారుమయమైన (టేకు చెక్కతో) రథం తయారు చేయించడానికి ధర్మకర్తల మండలి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. , మధ్యాహ్నం, రాత్రి మహాపూజానంతరం ఉచిత ప్రసాద వితరణ జరుపడానికి ధర్మకర్తల మండలి తీర్మానించింది. అమ్మవారి ప్రసాద వితరణ కోసం ఒక శాశ్వత నిధిని బ్యాంకులో ఏర్పాటు చేయడానికి ఉదారముగా విరాళములు అందించవలసినదిగా ధర్మకర్తల మండలి భక్తులను కోరింది. అట్లాగే దివి: 26062025 నుండి 10072025 వరకు శాకంభరీ నవరాత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు ఏర్పాట్ల గూర్చి చర్చించారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ బి. శివసుబ్రహ్మాణ్యం (చైర్మన్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఒరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరిరామేశ్వరరావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు అంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు మరియు ఎక్స్ ఆఫీషియో మెంబర్గా పార్నంది నర్సింహమూర్తి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి అమ్మవారి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. శేషు భారతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## సోమారంపేటలో ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలంలోని సోమారంపేట గ్రామంలో గ్రామస్తులు ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు.గ్రామ దేవత ఆశీస్సులు ప్రజలపై ఉండాలని మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్తూ పోచమ్మ ఆలయానికి వెళ్లి ముక్కులు చెల్లించుకున్నారు. సకాలంలో వర్షాలు పడి సంవృద్ధిగా పంట పొలాలు కళ కళ లాడాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల మాజీ ఎంపీపీ వెంకట రమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డే ఆనందరెడ్డి తో పాటుగా మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా అనిల్ కుమార్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా మంద అనిల్ కుమార్ ను పార్టీ ఏక గ్రీవంగా ఎన్నుకుంది. ఇటీవల జిల్లా కేంద్రములో సీపీఐ పార్టీ నాల్గవ మహా సభలో కార్యావర్గాన్ని ప్రకటించగా, అందులో అనిల్ కుమార్ పేరును ఖరారు చేశారు. మండలములోని వెంకట్రావు పల్లె కు చెందిన అనిల్ కుమార్ మొదటి నుండి విద్యార్థి నాయకుడుగా చురుకైన పాత్ర పోషించి పార్టీ జిల్లా నాయకుల మన్ననలు పొందారు. అంతే కాకుండా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శిగా పని చేస్తూ అనేక మంది పేద విద్యార్థులకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల హక్కులు,వారికి కావలసిన అవసరాలు తీర్చడానికి అనునిత్యం ప్రశ్నించే గొంతుగా పని ఉంటూ ఆ దిశగా కృషి చేస్తానని తెలిపారు.

## యువత మత్తుపదార్థాలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండల ప్రజలు మత్తుపదార్థాలు మాదకద్రవ్యలకు దూరంగా ఉండాలని జిల్లాలోనే వీర్నపల్లి మండలాన్ని మాదకద్రవ్యలు వాడని మండలంగా ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ఎస్సై ఎల్లగౌడ్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సందర్బంగా ఎస్సై ఎల్లగౌడ్ ఆదివారం రోజు సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మండల ప్రజాప్రతినిధులు భూత శ్రీనివాస్, మదన్ నాయక్, పెడతానాపెల్కి చంద్రమోళి, గద్దరాశి భగవంతం,మాచర్ల హరీష్, జంగం అంజయ్య, గంగాధరి సంజీవ్ లతో కలసి మండల యువతకు మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది యువత మత్తుపదార్థాలకు బానిసలు కాకూడదని, యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మరలని, మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వారోత్సవాలలో భాగంగా మండల ప్రజలను ఉద్దేశించి ఎస్సై మాట్లాడారు మండల ప్రజలు మత్తుపదార్థాలను బహిస్కరించాలని యువతకు పిలుపునిచ్చారు



## రాజన్న సేవలో సినీ నటుడు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను వెండి తెర, బుల్లి తెర నటుడు హనుమండ్ల ప్రణయ్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహాలక్ష్మి, ప్రతిఘటన, రుతుగీతం, రామసక్కని సీత, చదరంగం, బొమ్మరిల్లు లాంటి అనేక సీరియల్స్‌తోపాటు ఆర్.నారాయణమూర్తి అన్నదాత సుఖీభవ సినిమాలో మొదటి సారిగా నటించినట్లు ఆయన చెప్పారు. స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి కల్పించాలి

◆ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు వినతి

వేములవాడ, ప్రభాతవార్త.



రాష్ట్రంలోనే మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి ఎన్నికైన ఏకైక శాసన సభ్యుడు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రిగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం తరుపున ఆదివారం వినతి అందజేశారు. రాష్ట్రంలోనే అతి పెద్ద సామాజిక వర్గమైన మున్నూరు కాపులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని, ఇందుకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు అవకాశం కల్పించాలని కోరారు. వినతి అందజేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొంచెట్టి శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు కచ్చకాయల ఎల్లయ్య, చెలుకల తిరుపతి, పట్టణ అధ్యక్షులు ఇప్పపూల అజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొందిల మహేష్, కచ్చకాయల బాలరాజు, బోయినపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమిరిశెట్టి భూమిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు తోట రాజు, సాయిని అంజయ్య, మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, బొప్ప బిక్షపతి, రుద్రంగి మండల అధ్యక్షులు తూం జలపతి, ఎర్రం గంగ నర్సయ్య, పొంచెట్టి సురేష్, పోశెట్టి మధు, పొంచెట్టి సాయి, పొంచెట్టి ప్రతాప్ తదితరులున్నారు.

## పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని 10 వార్డు సుబ్రహ్మణ్యం నగర్‌కు చెందిన మల్యాల పందరినాథ్ (27) ఇటీవల ఆరెపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆదివారం పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ చందు, అంజత్ పాషా, పర్వేజ్, గణేష్, దేవరాజు, సాయి గౌడ్ తదితరులున్నారు.



## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ దుబాసి దేవేంద్ర శ్రీనివాస్ తల్లి మల్లేసవ్వ ఇటీవల మరణించగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ దుబాసి దేవేంద్ర శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులున్నారు.

## మాధకద్రవ్యాలకు దూరంగా ఉండండి

◆చందుర్తి ఎస్సై రమేష్

◆మల్యాల లో అవగాహన సదస్సు

చందుర్తి జూన్ 22 ప్రభాతవార్త:



మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ పిలుపునిచ్చారు, చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఆదివారం సాయంత్రం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈసందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ....నషా ముక్త్ భారత్ అభి యాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులకు , ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు, మత్తుపదార్థాల వలన కలిగే ఆనర్థాలు, ఇబ్బందులపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రివర్గంలో మున్నూరు కాపులకు స్థానం కల్పించాలి

◆ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి

చందుర్తి జూన్ 22 ప్రభాతవార్త:

రాష్ట్ర మంత్రివర్గంలో మున్నూరు కాపుల కు స్థానం కల్పించాలని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు, రాష్ట్రంలో ము న్నూరు కాపు సామాజిక వర్గం నుండి ఏకైక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గెలుపొందారని కావున ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్నారు, హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కలసి వినతి పత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి పొంచెట్టి శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు కచ్చకాయల ఎల్లయ్య పట్టణ అధ్యక్షులు ఇప్ప పూల అజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొందిల మహేష్ నాయకులు కచ్చకాయల బాలరాజు, అమిరిశెట్టి భూమిరెడ్డి, తోటరాజు, సాయిని అంజయ్య, సోయినేని కరుణాకర్, బొప్ప బిక్షపతి, తూం జలపతి, ఎర్రం గంగ నర్సయ్య,పొంచెట్టి సురేష్, పోశెట్టి మధు, పొంచెట్టి సాయి, పొంచెట్టి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన నాయకులు

రుద్రంగి-ప్రభాత వార్త:




రుద్రంగి మండల కేంద్రంలో హనుమాన్ ఆలయం నుండి ఇందిరాచౌక్ వరకు ప్రధాన రహదారి సీసీ రోడ్డు పనులను ఆదివారం కాంగ్రెస్ నాయకులుప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హనుమాన్ ఆలయం నుండి ఇందిరాచౌక్కు వెళ్లే దారి సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులుపడుతుండటంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లాగా 1 కోటి 52లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, పల్లి గంగాధర్, కేసీరెడ్డి నర్స రెడ్డి, అభిలాష్, లింగం, యాదయ్య,శ్రీనివాస్, శ్రీకాంత్, మనోజ్, లచ్చిరెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

◆రూరల్ ఎస్సై అంజయ్య

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



మాదక ద్రవ్యాల దుర్వినియోగంఅక్రమ రవాణా అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట గ్రామంలో ఎస్ఐ అంజయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్ముల‌న గురించి ప్రతీ ఒక్కరు సహకరించాలని, గంజాయి వంటి మాదక దృవ్యాలను సాగుచేసినట్లు గాని, రవాణా చేసినట్టు గాని, సేవిస్తున్నట్టు గాని, విక్రయిస్తున్నట్టు తెలిసిన చట్ట పరమైన చర్యలు తప్పవని అన్నారు.యువత మత్తుకు బానిసలై తమ బంగారు భవిష్యత్తు నాశ నం చేసుకోవద్దని,గంజాయి కి సంబందించిన సమాచారం పోలీస్ వారికి అందిస్తే వారి సమాచారం గొప్యం గా ఉంచుతమని,మాదక ద్రవ్యాల నివారణలో ప్రతీ ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని కోరారు

# వేములవాడ పట్టణం, రాజన్న ఆలయం రెండు కళ్లలా అభివృద్ధి చేస్తాం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణం, రాజన్న ఆలయం రెండు కళ్లలా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని 3వ వార్డు లక్ష్మీపురం, 17వ వార్డు శాస్త్రినగర్, 18వ వార్డు గాంధీనగర్‌లో 32లక్షల రూపాయలతో సైడ్ డ్రైన్, సిసి రోడ్లు, సిసి కల్వర్టుల నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా ముందుకు పోతున్నామని అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. 52 ఏళ్లుగా చూస్తున్న వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ముందు రోడ్డు విస్తరణ విప్ నాయకత్వంలో ముందు అడుగు పడినట్లు తెలిపారు. ఇప్పటికే వందల కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశీర్వాదాలు అందజేయాలని పేర్కొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయిసమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కరీంనగర్ కలెక్టరేట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వరరావు, ప్రభాకర్,విప్ ఆది శ్రీనివాస్ లతో కలిసి పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కరెంట్ షాక్

నీరు లేక నిలిచిపోతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణం

ఇంటి నిర్మాణానికి అడ్డుగా మారిన ఇంటింటికి త్రాగునీరు అన్న కేసీఆర్ నినాదం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



అసలే పేదరికం ఇల్లు లేదు ఇంటి స్థలం లేదు దేవుడు వరమిచ్చాడు కానీ పూజారి కనికరించడంలేదు అన్న మాట మండలంలోని నరసింహులపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహలబ్ధిదారునికి ఎదురయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చేపట్టిన వేళ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నర్సింహులపల్లి గ్రామ ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడు నానా ఇబ్బందులు పడుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. మండలంలోని నర్సింహులపల్లి గ్రామానికి చెందిన వొల్లాల సుమతి భర్త శ్రీనివాస్ గౌడ్ కులం గౌడ నిరుపేద కుటుంబం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఐదు లక్షల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇటీవల ప్రారంభోత్సవం చేసి ప్రభుత్వ నిర్ణయించిన గడువు లోపల నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు అనుమతి జారీ చేయగా గతంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ నీటి ట్యాంకులకు సంబంధించిన విద్యుత్ వైర్లు ఖాళీ స్థలాల పై నుండి వేయడంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఆటంకంగా మారింది. విద్యుత్ మీటర్ పొందే అవకాశం లేకుండా పోతుందని అలాగే స్థలంలో నిరుపయోగంగా ఉన్న వైర్లను తొలగించాడానికి సంబంధిత అధికారులు నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సదరు వ్యక్తి కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ప్రభాతవార్త ముందుకు వచ్చి తన అభ్యర్థన తెలుపుకున్నాడు. ఎలాగైనా స్థానిక శాసనసభ్యులు, మండల అభివృద్ధి అధికారి, విద్యుత్ శాఖ అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ ఇంటి నిర్మాణానికి సహకరించాలని, ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నట్లు తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ను అప్పగించిన ఎస్ ఐ దీకొండ రమేశ్

ఓదెల ప్రభాత వార్త:



చీఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న స్వామి ఎస్సైకి తెలుపగా స్వామి యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ నెంబర్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సిఈ ఐఆర్ . జీవోవి.ఐఎన్ వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయాగ సిఈఐఆర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్డ్ డీటైల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ కార్డు వేసి ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేశ్ మొబైల్ ఫోన్ ను రికవరీ చేశారు. అట్టి సెల్ ఫోన్ ను ఆదివారం ఎస్సై పోలీసు స్టేషన్ వద్ద బాధితునికి 18 వేల రూపాయల విలువగల సెల్ ఫోన్ అందజేశారు అనంతరం ఎస్ ఐ దీకొండ రమేశ్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నట్లయితే వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టినెంబర్ ను వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ఫోను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సిఈఐఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రమేష్ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గంగిపల్లిలో 25 ఏళ్ల అనంతరం కలయిక

మానకొండూర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని గంగిపల్లి గ్రామ ప్రభుత్వ హైస్కూల్లో 1999-20 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 25 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులందరూ చదువుకున్న బడిలో కలయికతో వాళ్ల ఆనందానికి అంతులేకుండా పోయింది. విద్యార్థి దశలో పాఠశాలలో చదువుకున్నప్పటి చిలిపి చేష్టలు తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. మనలో ఎవరికి ఏకష్టం వచ్చినా అందరం అండగా నిలవాలని అనుకున్నారు. అనంతరం ఆట పాటలతో కేరింతల మధ్య వేడుకలు జరుపుకున్నారు.




## ఓదెల మల్లన్న దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడంతో పలు రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల సందడి ఎక్కువ ఉంది స్వామివారి దర్శనానికి క్యూ లైన్ లలో భక్తులు బారులు తీరినారు ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న ఆని భక్తులు అంటారు ఓదెల మండల యాదవ సంఘం అధ్యక్షులు కావటి రాజు స్వామివారికి కోడేను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య,ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేసినారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



జులై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ ముద్రించిన బుక్ లెట్ ను ఆదివారం జూలపల్లి స్థానిక ప్రభుత్వ కాలేజీ ఆవరణలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి.జ్యోతి మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేస్తూ, యజమానులకు లాభం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మికులందరికీ నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని కార్మిక,ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెలో మండలంలోని గ్రామపంచాయతీ, ఆశా, అంగన్వాడి,హమాలి తదిత ర అన్ని రంగాల కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే ప్రస్తుతం 8 గంటల పని విధానం 12 గంటలుగా మారుతుందని,సమ్మె హక్కు నిర్వీర్యం అవుతుందని, ఇప్పటివరకు కార్మికులకు అందుతున్న పీఎఫ్,ఈఎస్ఐ, బోనస్,సెలవులు లాంటి సంక్షేమ చర్యలన్నీ ఆపివేస్తారని అసలు కార్మిక సంఘాలు పెట్టుకునే అవకాశాన్ని లేకుండా ఈ లేబర్ కోడ్స్ లో పొందుపరిచారని అందుకే కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జూలపల్లి మండలంలోని అన్ని రంగాల కార్మికులు,ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రెడ్డిమల్ల నగేష్, సంకెళ్ల చంద్రమోళి, న్యాతరి లచ్చయ్య, అంజయ్య, హనుమంతు, చీప్రశాంత్, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖం చాటేసిన ఋతుపవనాలు

**15 రోజులుగా కానరాని వానలు**

**ఆందోళనలో ములుగు రైతులు**

**పంటలను కాపాడుకునేందుకు**

**రైతుల అవస్థలు**

**వ్యవసాయ అధికారుల**

**సూచనలను పెడచెవిన**

**పెట్టిన రైతాంగం**

*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నప్పటికీ వర్షాలు కురవడం లేదు. ముందస్తుగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, వర్షాలు కురవడంలో ఆలస్యం అవుతుంది. వానకాలం సీజన్ ప్రారంభంలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు రైతులు తొందరపడి విత్తనాలను విత్తుకున్నారు.



దుక్కులు పోతం చేసుకుని ఖరీఫ్ కు సన్నద్ధమైన రైతులు ముందుగానే పత్తి, మొక్కజొన్న విత్తనాలను నాటారు. గత 15 రోజులుగా వర్షాలు కురకపోవడంతో ములుగు జిల్లాలో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పత్తి, మొక్కజొన్న పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ముందస్తుగా విత్తనాలు విత్తవద్దని వ్యవసాయ అధికారులు సూచించినప్పటికీ రైతులు వాటిని పెడ చెవిన పెట్టడంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందని తెలుస్తుంది. మొదట్లో కురిసిన వర్షాలకు దుక్కులు పోతం చేసుకుని పత్తి, మొక్కజొన్న విత్తనాలు వేసిన రైతులకు మొలకెత్తిన మొక్కలను కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురవకపోవడంతో ఎండలకు మొక్కలు ఎండిపోతున్నాయి. కొన్నిచోట్ల విత్తనాలు మొలకెత్తకపోవడం మొలకెత్తినవి సైతం నీరు లేక ఎండిపోతుండడంతో వాటిని కాపాడుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. కొన్నిచోట్ల విత్తిన పత్తి విత్తనాలు మొక్కజొన్న విత్తనాలు కొన్ని మొలకెత్తగా పోవడంతో తిరిగి విత్తనాలు మరోసారి వేస్తున్నారు. ప్రస్తుతం రైతులు మొలకెత్తిన విత్తనాల స్థానంలో తిరిగి విత్తనాలు విత్తుతున్నారు. వరుణుడు కరుణిస్తే తప్ప పంటలు దక్కే పరిస్థితి లేకపోవడంతో రైతులు వర్షాలు పడాలంటూ వనభోజనాలకు తరలి వెళ్తున్నారు. వర్షాలు కురవాలంటూ తమ పంటలను కాపాడాలని కోటొక్క దేవుళ్లను వేడుకుంటున్నారు.

## ప్రమాదాలకు కేంద్రంగా మారిన అబ్బాపురం క్రాస్ రోడ్

**రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి**

*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*



ములుగు మండలం జాకారం నుండి అబ్బపురం పోయే జాతీయ రహదారి క్రాస్ రోడ్ వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. 163 జాతీయ రహదారి నుండి వయా అబ్బాపురం నిజాంపల్లి, గోరికొత్తపల్లి, జగ్గయ్యపేట ద్వారా రేగొండ కు వెళ్లే ప్రధాన రహదారి ఉంటుంది. నిత్యం ఈ ప్రాంతం నుండి ములుగు, ఏటూర్ నాగారం, వెంకటాపూర్, గోవిందరావుపేట, మల్లంపల్లి తదితర గ్రామాలకు ప్రజలు వివిధ పనుల మీద వెళుతుంటారు. అయితే వివిధ రకాల వాహనాలపై వెళ్లే వారు జాతీయ రహదారిపైకి చేరుకోవడంతో ఆ రహదారిపై నుండి వేగంగా వచ్చే వాహనాలు నియంత్రణ కొరవడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు సైతం ఉన్నాయి. జాతీయ రహదారి జాకారం క్రాస్ వద్ద వేగాన్ని అదుపు చేసే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజేష్ తల్లి లక్ష్మి కి ఘన నివాళి

**సంతాప సభలో సిపిఎం**

**రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ )జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ తల్లి లక్షి మ్మ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి సాంబశివ అన్నారు. ఆదివారం గొంది లక్షి మ్మ సంతాప సభ కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది .ఈ సభకు ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి సాంబశివలు హాజరై మాట్లాడుతూ, సమాజ మార్పు కోసం రాజేష్ లాంటి ఒక యువకిశోరాన్ని కమ్యూనిస్టు పార్టీకి అందించిన గొప్ప మాతృమూర్తి గొంది లక్షి మ్మ అని అన్నారు. ఆమె మరణం బాధాకరమని ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. రాజేష్ చిన్న వయసులోనే తల్లి ప్రోత్సాహంతో విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొని అంచలంచెలుగా ఎదిగాడని అన్నారు. ఎలాంటి దురలవాట్లు లేకుండా ఉక్కు క్రమశిక్షణ నీతి నిజాయితీ చిన్నతనం నుండి అలవర్చుకున్నారని పేర్కొన్నారు. సమాజంలో ఎంతో మంది యువకులు ఉంటారని కానీ ఇలాంటి యువకిశోరాన్ని అందించిన తల్లి లక్షి మ్మ మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో యువత రాజేష్ అడుగుజాడల్లో కొనసాగాలని భవిష్యత్ తరాలకు దిక్సూచిగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ఆదివాసీ సేన రాష్ట్ర కార్యదర్శి ముడి సాయి బబా, మాజీ సర్పంచ్లు పాయం నారాయణ, జిమ్మ వరలక్షి మ్మ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి,పొదిల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి, మండల కమిటీ నాయకులు అంబాల మురళి, క్యాతం సూర్యనారాయణ, గుండు రామస్వామి,గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, సప్పిడి ఆదిరెడ్డి శాఖ కార్యదర్శి జిట్టబోయిన రమేష్ ,రాజేశ్వరి, సువర్ణ, సులోచన, పల్లపు రాజు, మన్సోజు బ్రహ్మాచారి, చిన్నపల్లి అశోక్, పాయం శారద, యానాల ధర్మారెడ్డి, మచ్చ సువర్ణ, గరుగు అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గొత్తికోయ కుటుంబాలకు వస్త్రాల పంపిణీ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై చల్లా రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని నందిపాడు గొత్తికోయ కుటుంబాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై చల్లా రాజు కుటుంబసమేతంగా వారికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గొత్తికోయ కుటుంబాల పిల్లలతో మమేకమయ్యారు. పిల్లలతో కలిసి కాసేపు ముచ్చటించారు. వారితో ఆత్మీయతతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను బహుకరించారు.

## చినుకమ్మా..నేల రావమ్మా..

**వర్షాల కోసం కప్పతల్లి ఆడిన పిల్లలు**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



జూన్ మూడవ వారంలో కూడా వర్షాలు కురవడం లేదు. వర్షాల కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. తొలకరి పలకరించినా.. తరువాత వర్షాలు ముఖం చాటేశాయి. దుక్కులు దున్నీ సిద్ధంగా ఉన్నారు రైతులు.. కానీ వర్షం చుక్క లేదు. దీంతో వర్షాల కోసం మండలంలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామంలోని పెద్దలు, పిల్లలు అందరూ కలిసి ఆదివారం కప్పతల్లి ఆట ఆడారు. గ్రామంలోని పిల్లలంతా కలిసి రోకలికి కప్పను కట్టి, పిల్లలు నడుముకు, కాలికి గజ్జెలు కట్టుకొని, కప్పను కట్టిన రోకలిని భుజాన మోసుకుంటూ నృత్యాలు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లికి స్నానం చేయించారు. చిన్నారులు కప్పతల్లితో ఇంటి ముందుకు రాగానే మహిళలు రోకలి కట్టిన కప్పపై నీళ్లు పోసి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వానలు బాగా కురువాలని, పాడిపంటలు పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పిల్లలు, పెద్దలు కలిసి అన్నవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ కప్పతల్లి ఆట ఆడినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



తెలంగాణ కోసం తెలంగాణ రావాలని ఎన్నో పోరాటాలు చేసిన కార్యకర్తలను ప్రభుత్వం వారిని గుర్తించి వారికి ఇస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని,తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ రెడ్డి సంధ్యారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంధ్యారెడ్డి మాట్లాడుతూ, 2014 ముందు తెలంగాణ కోసం గోవిందరావుపేట మండలం వ్యాప్తంగా ఎంతో మంది కార్యకర్తలు తెలంగాణ కోసం ఉద్యమించారని, ఎంతోమంది ఉద్యమకారుల రక్తం ఏరులై పారితేనే తెలంగాణ వచ్చిందని అలాంటి ఉద్యమకారులను అలాంటి కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించడం లేదని, ఎలక్షన్ల ముందు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి తగు న్యాయం చేస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ఇప్పటివరకు ఉద్యమకారులను పట్టించుకోకపోవడం విస్మయానికి గురి చేస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వం ఇస్తానన్న హామీలు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు, గుర్తింపు కార్డు, బస్సు పాస్, హెల్త్ కార్డులు వీటిని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి అమలు చేయాలని ఇస్తానన్న హామీలను వర్తింపజేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు కొండి రమేష్,తుక్కాని సుగుణ, యాస పూలమ్మ,నిమ్మల సుహాసిని, తుక్కాని సుజాత, మల్లమ్మ, గీత, సుజాత, సరోజన,సరిత, భాగ్యలక్షి మ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 2 లక్షల 11వేల ఎకరాల వరకు వరి సాగు

**జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

జిల్లాలోని 54 క్లస్టర్ల పరిధిలో 2 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, 2 లక్షల 11 వేల ఎకరాల వరకు వరి పంట సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్షలో ఆయన మాట్లాడారు. 55 వేల ఎకరాలలో పత్తి, మొక్క, కంది ఇతర హార్టికల్చర్ పంటలు మిగిలిన భూములలో సాగు అవుతాయని తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు క్రింద లక్షా 80 వేల ఎకరాల ఆయకట్టు ఉందని అన్నారు. జూన్ నెలలో ఆరు తడి పంటల సాగు మాత్రమే జరుగుతుందని



అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. 50 శాతం పత్తి కొనుగోలు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 55 వేల ఎకరాల వరి పంట సాగు ప్రారంభించారని, జూలై నెలలో అధికంగా సాగు ప్రారంభం అవుతుందని అన్నారు. 3 కోట్ల రూపాయలతో 6600 క్వింటాళ్ల గ్రీన్ మేన్యూర్ సబ్సిడీపై పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు. జిల్లాలో 29 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని, మరో 3 వేల మెట్రిక్ టన్నులు అదనంగా బఫర్ స్టాక్ పెట్టుకుంటున్నామని, జీపీఎస్ ట్రాకర్ ద్వారా ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

## కులగణన ద్వారా సామాజిక మార్పునకు నాంది

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



దేశంలో జనగణన తో పాటు కులగణన చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఓబీసీ వర్గాలలో సామాజిక మార్పుకు నాంది పలుకుతుందని మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రచయిత పరికిపండ్ల నరహరి అభిప్రాయపడ్డారు. ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ వారి స్వగ్రామం బసంత్ నగర్‌లో కలిసిన సందర్భంలో తాను రచించిన ఓబీసీల పోరుబాట పుస్తకాన్ని పరికిపండ్ల నరహరి బీసీ ఉద్యమకారుడు శ్రీమన్నారాయణకు అందించారు. ప్రభుత్వ సర్వీసులో ఉంటూ ఓబీసీలకు దక్కల్సిన హక్కులపై పుస్తకాన్ని రాయడం ఓబిసిల సామాజిక స్థితిగతులను బాహ్య ప్రపంచంలోకి వెలుగు తీసుకురావడంతో ఓబిసి వర్గాలలో చైతన్యం నింపినట్లు అయిందని తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు. ఓబిసి వర్గాలలో అంతర్లీనమై ఉన్న కుల సమస్యలు, ఆర్థిక వెనుకబాటుతనం, పాలనలో భాగస్వామ్యం, లేకపోవడంతో అసమానతలు పెరిగిపోతున్నాయని అభిప్రాయపడ్డారు. ఓబీసీల చైతన్యానికి నాంది ప్రస్తావనగా, ఓ బీసీల పోరుబాట పుస్తకాన్ని రచించి ఓబీసీ సాహిత్యాన్నికి రూపకల్పన చేస్తున్న కృషికి రచయిత, మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాడూరి శ్రీమన్నా రాయణ ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రజక ఉద్యమకారుడు చాపర్తి కుమార్ గాడ్గే, కన్నాల గ్రామమాజీ సర్పంచ్ రామస్వామి, తాడూరి వివేక్, లక్ష్మణ్‌కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## 34 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

**ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి సెక్టార్ 3 పాఠశాలలో 1990 91లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 34 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అలనాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యా బుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయుడు కొండం గోపాల్ రెడ్డి, మంజరిలను ఘనంగా సత్కరించారు. ఆట పాటతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రఘువీర్ రెడ్డి, హేమంత్, కె.వి.రమణారెడ్డి, కొండం సత్యనారాయణ రెడ్డి, బి.రాజేందర్, రాజు, కిషోర్, సతీష్, ఫణీంద్ర, అన్నపూర్ణ, నాగమణి, రాజశ్రీ, సుప్రియ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో ఆదివారం ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి పట్నాల కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ నాయకులు, సభ్యులు నేవూరి సంపత్, పిట్టల రాజ్ కుమార్, చొప్పరి శేఖర్, గుజ్జేటి శేఖర్, తీగలస్వామి, నేవూరిస్వామి, నేవూరి పర్వతాలు, కట్ల కనకరాజు, తీగల సురేష్, చొప్పరి నర్సింగం, నేవూరి మల్లేశం, పిల్లి భూమయ్య, తీగల అంజయ్య, పిల్లి సంపత్, గుజ్జేటి సంపత్, తీగల రాజనర్సు, తీగల లచ్చయ్య, తీగల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప సభ

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ 11ఏళ్ల సుపరిపాలన సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలిగేడు మండలం ఇంచార్జ్ కంకణాల జ్యోతిబస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ 11 సంవత్సరాల కాలంలో అనేక పథకాలు తెచ్చి అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఫలాలను సమానంగా అందించి సుపరిపాలన చేశారని కొనియాడారు. భారత్, పాక్ యుద్ధం సమయంలో ఆపరేషన్ సింధూర్ పేరుతో అనేక సంవత్సరాల నుండి భరతదేశాన్ని పట్టి పీడిస్తున్న పాకిస్తాన్ ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపి పాకిస్తాన్ కి, ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క సత్తా ఏంటో చూపించారని తెలిపారు. అంతేకాకుండా మహిళలకు అనేక రంగాలలో సముచిత స్థానం కల్పించి మహిళా సాధికారతకు తోడ్పాడ్డారని అన్నారు. గత 11సంవత్సరాలుగా దేశంలోని రైతాంగానికి, శ్రామిక రంగానికి, పేద ప్రజలకు ఉచిత రేషన్ తో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించి దేశ ప్రగతిలో చరిత్ర సృష్టించారని అన్నారు. ప్రతి గ్రామంలో రచ్చ బండ అనే కార్యక్రమం నిర్వహించడం ద్వారా మోడీ ప్రభుత్వ పనితీరును ప్రతి పౌరుడి దృష్టికి తీసుకుపోవాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెండ రాజయ్య, సాయిల్ల రాజమల్లు, బొజ్జ సంపత్, దాడి రవి, గడ్డం తిరుపతిరెడ్డి, గడ్డం మల్లారెడ్డి, నల్లా గంగారెడ్డి, ఇంజపురి సోనీ, గణవేణి అజయ్, కత్తెర్ల హరీష్, మహేందర్, గుంటి అశోక్, చిమ్మల్ల రాజు, పొట్టాలా అశోక్, కొమ్ము మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుని నిర్లక్ష్యం

**మూడేళ్ల బాబుకు చేయి కాలిన అందించని వైద్యం**

**జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**


**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



మూడేళ్ల బాబుకు చేయి కాలడంతో ఆదివారం ఉదయం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కొరకు రాగా వైద్యుడు ట్రీట్మెంట్ అందించలేదని బాధితుడు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన సతీష్ తన మూడేళ్ల కొడుకు ఆశీత్ నందన్ ఉదయం ఇంటిలో ఆడుకుంటూ పొయ్యి వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు బాబు చేతు పొయ్యి నిప్పులలో పడగా చేయి కాలడంతో బొబ్బర్లు రాగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి వైద్యం కొరకు ఉదయం 7 గంటల ప్రాంతంలో బాబుతో వచ్చాడు. డ్యూటీలో ఉన్న సిస్టర్లు ఆస్పత్రిలో విధుల్లో ఉన్న వైద్యుడు విశాల్ కు తెలిపిన కానీ వైద్యుడు విశాల్ కనీసం బాబుని చూడకుండానే సిస్టర్లకు అయింట్మెంట్ రాసి వెళ్లగొట్టుమని తెలుపగా సిస్టర్లు అదే పని చేసి వెళ్లగొట్టారు. దీంతో బాబు తండ్రి సతీష్ వైద్యుడు వచ్చి బాబును చూడడా అని ప్రశ్నించిన కానీ సిస్టర్ల నుంచి సమాధానం లేదు. చేసేదేమీ లేక బాబుకు అయింట్మెంట్ రాపించుకొని వెళ్లిపోయాడు. సతీష్ డిఎంహెచ్‌ఓకు ఫోన్లో జరి గిన విషయాన్ని తెలిపాడు. డి సి హెచ్ ఎస్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఆపదలో కూడా వైద్యానికి వస్తే వైద్యం అందించని వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని బాబు తండ్రి సతీష్ పేర్కొన్నారు.

## ఘనంగా ఏఐఎఫ్‌బి 86వ ఆవిర్భావ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) 86వ ఆవిర్భావ వేడుకలు పెద్దపల్లిలో ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏఐఎఫ్‌బి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్నీ మాట్లాడుతూ కుల, మత రహిత సమాజ నిర్మాణం, అంతరాలు లేని దృఢమైన నూతన భారతావని నిర్మాణమే లక్ష్యంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచనలో పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. నిత్యం దేశంలోని అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో అభ్యర్థులను పోటీలో నిలుపుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులిపాక అనూష, కల్లేపల్లి రవి, కందుల మోనిక ప్రశాంత్, బొంకూరి నవీన్, సింగారపు భవాని, పల్లె రాజేందర్, భూమయ్య, వినయ్, శ్యాం, జోగు అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సుదర్శన్

**ఓదెల ప్రభాతవార్త:**

ఓదెల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పని సుదర్శన్ ను ఆదివారం ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు సుదర్శన్ మాట్లాడుతూ ఎన్నుకున్న విలేకరులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహకారం అందిస్తానని ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి
# మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన తాజా మాజీ జెడ్పిటిసి కొండ పలకల రామ్మోహన్ రావు చిన్నాన్న దామోదర్ రావు మృతి చెందగా, విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు, కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎడవెల్లి అశోక్, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి నాయకుడు కోటేశ్వరరావు గణేష్ పాల్గొన్నారు.

## చదరంగం పోటీలలో
# ఉపాధ్యాయిని ఉమారాణి ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయునిగా విధులను నిర్వర్తిస్తున్న సుంకె ఉమారాణి కరీంనగర్లో నిర్వహించిన చదరంగం పోటీలలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మొండయ్య అభినందించి బహుమతులను అందజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య బండపల్లి మల్లికార్జున్ గట్టు శ్రీవాణి మాధవరపు శారద సంకనభట్ల సురేందర్ పలువురు ప్రత్యేకంగా అభినందించారు సిఆర్పిలు సురేందర్ రమేష్ జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కవి రాజిరెడ్డికికి
# ఆంధ్రప్రదేశ్ లో పురస్కారం

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 22*

కవితకు కాదేది అనర్హం అన్నట్లు ఎల్లలు దాటిన కవితా మాధుర్యంతో తను పుట్టిన గ్రామానికి పేరు తెచ్చిన సందర్భం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి శీలం రాజిరెడ్డికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడలోని పిఠాపురం రాజావారి కళాశాలలో ని ఆడిటోరియంలో జరిగిన కవి సమ్మేళనంలో రైతుల అవస్థలపై చేసిన కవితా పటణంతో ప్రతి మనసు ఆలోచింపజేసే విధంగా కవిత రాసినందుకు గజమాలతో సత్కరించి పురస్కారం అందజేశినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేధిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ఈశ్వటరీ నాగభూషనం, చిట్టె లలిత మొదలగు వారు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన 'కాపు'

*కొత్తగూడెం టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*

లక్ష్మీదేవిపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు మనవడు పంచకట్టు వేడుక, మనవరాలి వస్త్రాలంకరణ వేడుకకు కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ దంపతులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్స్ రుక్మంగాధర్ బండారి, అంబుల వేణుగోపాల్, రావి రాంబాబు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, లక్కీ పాల్గొన్నారు.

# చిత్రపటాలకు పాలాభిషేకం

**ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి కూస రవీందర్ చిత్రపటానికి పాలాభిషేకం**

బోయినిపల్లి, ప్రభాతవార్త:



బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కత్తెరపాక శ్రీనివాస్ మాట్లాడుతూ టిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ భర్త బోలవేణి తిరుపతి ఎమ్మెల్యే సత్యమన్న కూసరవన్న చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక బొడ్రాయి వద్ద ఉన్న ఫ్లెక్సీ చింపాడు నీవు ఒక్క మాజీ ప్రజా ప్రతినిధి వై చిల్లర పనులు ఏంటి అని ఈ బానిస బతుకు ఏంటి అని ఇంకోసారి ఇలా చేస్తే నీకు దేహశుద్ధి తప్పదని హెచ్చరిస్తున్నాను ఈ కార్యక్రమంలో నాగుల అంజయ్య, కత్తెరపాక రవీందర్, శాలివాన శ్రీనివాస్, నాగుల వంశీ గౌడ్, వల్లంపట్ల శ్రీనివాస్, రాజయ్య, సట్టా తిరుపతి, అభిలాష్, నరేష్, దేవరాజ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం రైతుల కప్పతల్లి ఆట

బోయినిపల్లి, ప్రభాతవార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలనే ఆశయంతో బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతులు ఆదివారం వరుణ దేవుణ్ణి భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. సంప్రదాయ విశ్వాసాలను పాటిస్తూ, కప్పతల్లి ఆటను ఆడారు. బోరు బావులు ఎండిపోవడం, పొలాలు వరుసగా ఎండ వేడిమిలో ముదిరిపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వర్షాలు కురవాలన్న ఆకాంక్షతో, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో చిన్నారులు, మహిళలు కలసి కప్పతల్లి ఆటను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతుల ఆకాంక్షకు ప్రకృతి అనుకూలంగా ఉండాలని, త్వరలోనే వర్షాలు కురిసి రైతుల శ్రమ ఫలించాలన్నది అందరి ఆకాంక్ష.

## మండల కేంద్రంలో
# డయాలసిస్ చేయాలి

*నెల్లికుదురు, జూన్ 22, ప్రభాతవార్త*

నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ దావకానలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి డయాలసిస్ పేషెంట్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను కోరుతున్నట్లు డయాలసిస్ పేషెంట్ చంద్రమోళి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చాలామంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని వారు వివిధ మారుమూల ప్రాంతం నుండి మండల హెడ్ క్వార్టర్ నెల్లికుదురుకు చేరుకొని మహబూబాబాద్ కి వెళ్లి సరికి ఒకొకసారి టైం సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. డయాలసిస్ చేయించుకొని తిరిగి సాయంత్రం హెడ్ క్వార్టర్ కు చేరుకోవడానికి సాయంత్రం ఏడూ గంటలు అయితే బస్సు మహబూబాద్ నుండి తొర్రూరు వెళ్లే బస్సులు లేక ఇబ్బందుల పాలు అవుతున్నారని అన్నారు కొంతమంది సాయంత్ర షిఫ్ట్ వారు డయాలసిస్ చేసుకుంటే నైట్ ఆసుపత్రిలోనే పండుకోవాల్సి నా సందర్భాలు ఉంటున్నాయని తెలిపారు. డయాలసిస్ చేయించుకొని ఉన్న పేషెంట్ రెస్ట్ లో ఉండాలి కానీ డయాలసిస్ చేసుకున్నాక మహబూబాబాద్ నుంచి నెల్లికుదురుకి 27 కిలోమీటర్ల దూరంలో బస్సులో వస్తుంటే బస్సు శబ్దానికి చాలా నొప్పి మెడ నొప్పులు వచ్చి కూర్చోలేక నడుముల నొప్పితో ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. మళ్లీ మారుమూల ప్రాంతానికి వెళ్లాలంటే బస్సు సౌకర్యాలు లేక ఆటోలో వెళ్లాల్సిన సందర్భం ఉంటుంది ఆటోకు కిరాయి ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి. కావున ప్రభుత్వం అధికారులు స్పందించి మండల హెడ్ క్వార్టర్ లో కనీసం ఒక ఐదు నిమిషాలు ఏర్పాటు చేసి పేషెంట్లను ఆదుకోవాలని కోరుతున్నట్లు పేషెంట్లు తెలిపారు

# చొప్పదండి వార్త



## ఆర్థిక సహాయం అందించిన
# ముద్దం తిరుపతి గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన భూసారపు శ్రీనివాస్ కుమారుడు భూసారపు వెంకటేష్ జాతీయస్థాయి తైకాండో పోటీలకు ఎంపిక కావడంతో ఆ విద్యార్థికి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహించారు ఈ మేరకుఆయన 5 వేల నగదును ఉత్తరాఖండ్ వెళ్లడానికి అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రజాసేవ ఆపదలో అవసరం ఉన్నవారికి నేనున్నాను అంటూ దాతృత్వం చాటుతున్న ఎమ్మెల్యే ను సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబోధి సునీల్, బుర్ర హరీష్ గౌడ్ భూసారపు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## గొప్ప మనసును చాటుకున్న
# వోడ్నాల యగ్నేష్

గంగాధర, ప్రభాత వార్త:



గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన చిప్ప లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్ ఆదివారం రోజున బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. రూ. 5000/ ఆర్థిక సహాయం అందజేశారు. లచ్చయ్య కుమారుడు చిప్ప హర్షవర్ధన్ ప్రస్తుతం 10వ తరగతి చదువుతుండగా ఇంటర్మీడియట్ ఎస్ఆర్ కాలేజీ లో రెండేళ్ల పాటు స్వంత ఖర్చుతో చదివిస్తానని కుటుంబానికి యగ్నేష్ హామీ ఇచ్చాడు. తమ కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించిన యగ్నేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దోమకొండ మహేష్, నాయకులు ముద్దం నగేష్, కర్ర కార్తీక్ రెడ్డి, డాక్టర్ చిప్ప శ్రీనివాస్, మ్యాక వినోద్, ఎండీ బాబుమియా, దూస మల్లేశం, చిప్ప రాకేష్, చిప్ప శ్రీనివాసల్, యూత్ కాంగ్రెస్ సభ్యులు మల్యాల అజయ్ వేములవాడ సాయి, బైరి పవన్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం గొర్ల కాపర్లు ఐక్యం కావాలి

**గొల్ల కురుమ పిల్లలు ఉన్నత**

**చదువులు చదవాలి**

**రాష్ట్ర కార్యదర్శి ఉడుత**

**రవీందర్,కేయూసీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ**

*మహబూబాబాద్ టౌన్ ప్రభాతవార్త జూన్ 22;*
గొర్రెలు మేకల పెంపకం దారుల తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభ శీలీజులి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముందు సంఘం జెండాను ఆవిష్కరణ గౌరవ అధ్యక్షులు చెలగొల్ల మల్లయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కొమ్మనబోయిన శ్రీనివాస్ చిత్రపటానికి సంగం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ. రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆలేటి యాదగిరి లు పూలమాలవేసి నివాళులర్పించారు . సంగం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కాసాని ఐలయ్య గారితో పాటు వివిధ ప్రమాదాల్లో మరణించిన వారందరికీ మహాసభలో సంతాప తీర్మానం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవింద్ ప్రవేశ పెట్టారు. మహాసభ మౌనం ప్రకటించింది. అనంతరం సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడత రవీందర్ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ మాట్లాడుతూ, గొర్ల కాపరులు అనేక సమస్యతో అనేక రకాలుగా




ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల మేకల పెంపకం అనేక పోరాటల ఫలితంగా కెసిఆర్ ప్రభుత్వం గొర్ల పంపిణీ చేస్తామని ప్రకటించింది సగం మందికి పంపిణీ చేసి, మిగతా సగం మందిని డీడీలు కట్టించుకుని పంపిణీ చేయకుండా మోసం చేసింది. గత ఎన్నికల ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం గొర్ల పంపిణీ చేయలేదని నేను అధికారంలోకి వస్తే గొర్రెల పంపిణీ రెండు లక్షల ద్వారా నగదు బదిలీ చేస్తామని కామారెడ్డిలో జరిగిన బీసీ డెకరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 15 .16.17 పెట్టింది. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుంది. రెండు సంవత్సరాలు అవుతున్నా టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన డీడీలను వపాస్ ఇచ్చింది. గొర్ల పంపిణీ చేయలేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించింది గొర్ల కాపలా అకౌంట్లో రెండు లక్షల నగదు బదులు చేయాలని ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ మాట్లాడుతూ గొల్ల కురుమ కుటుంబంలో పుట్టిన పిల్ల ఉన్నత చదువులు చదువుకునే ప్రయోజకులు కావాలని ఆయన అన్నారు. యువత సమాజం పట్ల అవగాహన. సామాజిక సేవ కలిగి ఉండాలని గొర్ల కాపలా కు అండగా యువత నిలబడాలని సమాజంలో గౌరవంగా జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య ఆలేటి యాదగిరి. డాక్టర్ శ్రీమతి జంగా వసుమతి యాదవ్ గారు మాట్లాడారు సంగం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాల రిపోర్టును మహాసభలో ప్రవేశపెట్టారు . ఈ రిపోర్టుపై అన్ని మండలాల నుండి హాజరైన ప్రతినిధులు మాట్లాడారు రిపోర్టును ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

**తీర్మానాలు** :కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండు లక్షల నగదు బదిలీనిగొర్ల కాపర్ల అకౌంట్ లో వేయాలి ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. చనిపోయిన గొర్ల మేకలకు ప్రభుత్వమే ఇన్సిడెంట్ సౌకర్యం కల్పించాలి. ఈ తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కేశబోయిన మల్లయ్య, చిన్నాల కట్టమల్లు, నూకల లక్ష్మీ నారాయణ, సోమనబోయిన లింగయ్య, గంధ్రకోటి కుమార్, మానుక సురేందర్, చిన్నబోయిన అశోక్, సూరబోయిన బిక్షపతి, .రమేష్. రేఖ దేవేందర్ కుండే అశోక్, చెట్లరాములు, గుండెబోయిన సత్యనారాయణ, వర్కబోయిన మహేష్,వెంకటేష్, చందు మల్లయ్య, దేవనబోయిన మల్లయ్య,ఆముదగాని రఘు, ఎడ్ల శ్రీనివాస్,నేతుల రాకేష్, సత్తిదోని, రమేష్,నరసయ్య మంచాల హరీష్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదలతో రైతుల కళ్ళలో ఆనందం

**కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్**

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 22.*



ఖరీఫ్ పంటల ప్రారంభంలోనే అన్నదాతల కళ్ళలో ఆనందం నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు పరుస్తున్న రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వానాకాలంలో సాగుకు సిద్ధమవుతున్న సమయంలో రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందని అన్నారు. రైతు భరోసాతో విత్తనాలు,ఎరువులు ఇతర సాగు అవసరాలు తీరుతాయని దీనితో రైతుల అవసరాలకు మేలు చేసిన వారయ్యారని అన్నారు. రైతుల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తూ, భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చబోతున్నారని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలి

**బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్**

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 22.*
ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బయ్యారం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ మోడీ ప్రభుత్వ పాలన పనితీరుపై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## ఆశాలకు స్థిర వేతనం 26 వేలు ఇవ్వాలి

**నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

**జులై 9న సార్వత్రిక సమ్మెను ఆశాలు జయప్రదం చేయాలి**

**ఆశా యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి**

*మహబూబాబాద్ బ్యూరో ప్రభాతవార్త జూన్ 22;*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆశా వర్కర్లకు స్థిర వేతనం 26 వేలు ఇవ్వాలని, పెట్టుబడిదారుల లాభాల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశాలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జగన్నాథం భవనంలో ఆశా యూనియన్ జిల్లా కమిటీ సమావేశం ఉపేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాధవి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, లాభాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేసేందుకే ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని తెలిపారు. లేబర్ కోడ్ ల అమలులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎనిమిది గంటల నుండి పన్నెండు గంటలకు పనిని పెంచి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. గత అనేక సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆశాను కార్మికులుగా గుర్తించాలని, స్థిర వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన లేబర్ కోడ్ లను రద్దు, కార్మిక హక్కుల పరిరక్షణతో పాటు కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, ధరలు తగ్గించాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని ఆశా వర్కర్లు ఐక్యంగా కదిలి జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు హసీనా, స్వరూప, రేణుక, కరుణ, చంద్రకళ, నిర్మల, రాధ, జ్యోతి, నీలా, సునీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలి

**- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*
విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ జేబీపీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగంలో పొందుపరచిన ప్రకారం దేశంలోని 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాల్సి ఉండగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,దివ్యాంగులకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని,2009 లో చట్టం చేసినా విద్యాహక్కు చట్టాన్ని ఏ ప్రైవేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని ఆరోపించారు. పాలకులే పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తూ ఉండటం చేత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి అరకొర నిధులు కేటాయించడం మూలంగా విద్యా రంగం సంక్షోభంలో పడి అట్టడుగు వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యాహక్కు చట్టం 2009 అమలు కొరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవి కుమార్,వంగా రవిశంకర్,పూణెం మురళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## 4025 కేజీల నల్లబెల్లం, 20 కేజీల పట్టిక పట్టివేత

*పాల్వంచ టౌన్, జూన్ 22 - ప్రభాతవార్త:*
నాటు సారాయి తయారీ కి ఉపయోగించే 4025 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక తో పాటు వాటిని తరలించే బొలెరో పికప్ వాహనాన్ని పట్టుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ డీసీ బి.జనార్దన్ రెడ్డి, ఏసీ బి.గణేష్, ఏఈఎస్ తిరుపతిల ఆదేశాల మేరకు దమ్మపేట సెంటర్, పాల్వంచలో వాహన తనిఖీలు నిర్వహించగా బొలెరో పికప్ వాహనము నందు 4025 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక , 10 లీటర్ల నాటు సారాయి, 2 సెల్ ఫోన్ లు, ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఎస్‌హెచ్ఓ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పాల్వంచ లో అప్పగించనైనది.. ఇట్టి తనిఖీలలో ఎస్సై హరి రావు,హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ వెంకట్,హరీశ్, వీరబాబు పాల్గొన్నారు.. మత్తు పదార్థాల రవాణా, వినియోగం గురించి ఏదైనా సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు డయల్ చేసి తెలియజేయగలరు.

## ప్రజల పక్షాన సీపీఐ పోరాటాలు

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :*
ప్రజల పక్షాన సీపీఐ నిరంతర పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26న మణుగూరు మండల, పట్టణ సీపీఐ మహాసభలను స్థానిక కిన్నెర కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు ఈ మహాసభలకు పెద్దఎత్తున కార్యకర్తలు, కార్మికులు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో సర్రెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, వై.రాంగోపాల్, రామనర్సయ్య, జీవీ, పుల్లారావు, మేకల ఈశ్వర్‌రావు, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, జక్కుల రాజబాబు, తోట రమేష్, చింతల దశరథం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుని సందర్శన

గోదావరిఖని,ప్రభాతవార్త:




వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమాన్ని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవ చేయాలనే సంకల్పం చాలా గొప్పదని, ఆ సంకల్పం వలన కొంతమంది నిరాధార్యులైన వారికి భోజన వసతి, రక్షణ లభిస్తుందని, ఆశ్రమనిర్వహకులను అభినందించారు. ఈశ్వర కృప వృద్ధాశ్రమ అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని, అవసరమైన సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వృద్ధులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షుడు పిటి స్వామి, డైరెక్టర్లు సత్తయ్య, జాకా సత్యనారాయణ, ఆడిటర్ సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 11ఏళ్లలో భారత దేశ దశ, దిశ మార్చిన మోడీ ప్రభుత్వం

**బిజెపి అంతర్గాం మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్**

గోదావరిఖని,ప్రభాతవార్త:

వికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోడీ సర్కార్ పాలన కొనసాగుతుందని, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దశ, దిశకు మార్చిందని, ఇది దేశ ప్రజలందరికీ అమృత కాలం లాంటిదని బిజెపి అంతర్గాం మండల ప్రధానకార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్ అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి శక్తి కేంద్ర పరిధిలో వికసిత భారత్ రచ్చబండ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకే రాష్ట్ర ప్రజలంతా బిజెపి వైపు మాస్తున్నారని, మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బొబ్బిలి రాము గౌడ్, సిన్నల రాజేందర్, అలవాలా లింగయ్య, లాగిశెట్టి కొండన్న, దర్శనలా చంద్రశేఖర్, చిన్నాల లింగయ్య, కాడే శ్రీనివాస్, కుదురుకోట రాజానర్సు, సిన్నలా ఓదెలు, మునుకుంట్ల పరమేష్, జాబు అంజి తదితరులు పాల్గొన్నారు.

## సుందిళ్ల డాన్ టూ డస్క్ పోగ్రాం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గోదావరిఖని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సుందిళ్ల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వద్ద డాన్ టు డస్క్ పోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రీజనల్ చైర్మన్ వల్లాల వెంకటేశ్వర్లు, గెస్టఅప్ హానర్ భువనగిరి వేణుగోపాల్, 107ఎ డిస్టిక్ గవర్నర్ ఇల్లందు కిషోర్, గుడిపేల్లి రమేష్, పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ గడ్డం రవీందర్ (పతంగ్), జోన్ చైర్ పర్సన్ అనంతుల రాజశేఖర్ హాజరయ్యారు. వాసవియన్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొంత మంది దాతల సహాయంతో చీరలు, గొడుగులు, నోట్ బుక్స్లు, రైతులకు హెడ్ లైట్స్ పంపిణీ చేశారు. గుడి ఆవరణలో పది బెంచీలు ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు గుండా రమేష్, జనరల్ సెక్రెటరీ కుక్కాడపు మురళీ, ట్రెజరర్ కోడగళ్ల సంపత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా నిరుపేద విద్యార్థినికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేపట్టారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1995-1996 బ్యాచ్ కు చెందిన శ్రీ లింగేశ్వర హై స్కూల్ పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంతో 30 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం సంతోషంగా ఒకరినొకరు తీపి గుర్తులు నెమర్ వేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు తుమ్మ వెంకటేశం, లక్ష్మీ కాంతరావు, కన్నె చంద్రయ్య, యాదగిరి, పురుషోత్తమరావు, వెంకటేశ్వర్లు, మల్లేశం తదితరులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు భాగ్యలక్ష్మి, అనిత, సరిత, బొల్లం వెంకటస్వామి, కోటగిరి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, గజబింకర్ పవన్, శంకరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య స్థితిలో ఉన్న వారికి అక్కున చేర్చుకోవటం సామాజిక బాధ్యత

**డయాలసిస్ పేషంట్లకు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఆరోగ్యమే మహ భాగ్యమని, అనారోగ్య స్థితిలో ఉన్న వారికి అక్కున చేర్చుకోవటం సామాజిక బాధ్యతని పలువురు వక్తలు అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో మంజూ అబాకస్ కార్యనిర్వహకులు మంజూల సౌజన్యంతో కిడ్నీ డయాలసిస్ పేషంట్లకు జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మంజూల సేవా నీరతిని పలువురు కొనియాడారు. పౌండేషన్ కార్య నిర్వహకులు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మగువ బాధ్యులు డాక్టర్ లక్ష్మీ వాణి, గాలి సునీత, అక్షయ పాత్ర స్వచ్ఛంద సేవా సంఘం వ్యవస్థాపకులు ముద్దసాని సంధ్యా రెడ్డి, జ్యోతి గాంధీ పౌండేషన్ బాధ్యులు భైరి మానస తదితరులున్నారు.

## పోషకాహారం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని సంజయ్ గాంధీ నగర్ ఒరియా గుడిసెలకు చెందిన ఐదు నెలల నిరుపేద గర్భిణీ ఊర్వశికి మొదటి కాన్పు సందర్భంగా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని గొప్ప ఉద్దేశంతో నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన నీడ దాత ధర్మపురి నాగలక్ష్మీ-రమేష్ దంపతులకు కుమార్తె హన్సిక పుట్టిన సందర్భంగా గత నెల పోషకాహారం అందించగా, రెండో నెల కూడా బాదం, పిస్తా, ఖర్జూర, మదర్ హార్లిక్స్, పండ్లు, పోషకాలతో కూడిన ఆహారం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద గర్భిణీ స్త్రీ పోషకాహారం అందకుంటే పిల్లలు పోషకాహార లోపంతో పుడతారని, అలాంటి పేద గర్భిణీలకు మొదటగా పోషకాహారం అందించి ఆరోగ్యవంతమైన పిల్లలకు నీడ గత మూడు సంవత్సరాలుగా 9 మంది నిరుపేదలకు గర్భిణులకు డెలివరీ అయ్యే వరకు అందించడం జరిగిందని తెలిపారు. ఎక్కడ నిరుపేద గర్భిణులు ఉన్న నీడ వంతు సహకారం తప్పకుండా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, గుర్రం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## బాసాని రాజయ్య స్మారక సంస్థ ఏర్పటుకు సహకరించండి

**కొండేల మారుతి**

మంథని, ప్రభాతవార్త:



ప్రజాక్షేత్రం లో 50 సంవత్సరాలు సేవాలందించిన దివంగత బాసాని రాజయ్య స్మారకసంస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండేల మారుతి అన్నారు.ఆదివారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో బాసాని రాజయ్య సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక,కర్షక,వ్యాపార రంగాల్లో అపార సేవలు అందించిన రాజయ్య చంద్రబాబు యన్టీఆర్ రాజశేఖరరెడ్డి లతో బాటుగా మంత్రులు ఎంఎల్ఏలతో పరిచయాలు దండిగా ఉండేవనీ కొనియాడారు.తాటి బుచ్చయ్య అధ్యక్షతన జరిగిన సంతాప సమావేశం రానున్న ఆదివారం మంథని చరితపుటల్లో బాసాని సేవాపథం ప్రతీక గా పెద్ద ఎత్తున సంతాప సభ నిర్వహించనున్నట్టు మారుతి తెలిపారు. తాటి బుచ్చయ్య గౌడ్ అధ్యక్షతన కొనసాగిన ఈకార్యక్రమం లో బాసాని రమేశ్, బోగోజు శ్రీనివాస్, రామడుగు మారుతీరావు, పొరెడ్డి వెంకటరెడ్డి, నారమల్ల క్రిష్ణ. బెజ్జంకి దిగంబర్, మంథనీ హమాలీసంఘం అధ్యక్షుడు,పోతుజ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంథని గ్రంథాలయ రీడర్స్ ఫోరం కమిటీ అధ్యక్షునిగా రాజమోళి గౌడ్

మంథని,ప్రభాతవార్త:



మంథని గ్రంథాలయ శాఖ రీడర్స్ ఫోర్నర అధ్యక్షునిగా మేడగోని రాజమోళి గౌడ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా మంథని విద్యార్థి యువత మరియు సీనియర్ సిటిజన్స్ ఫోరం సంస్థ కార్యాలయంలో అధ్యక్షులు కొండల మారుతి గారి ఆధ్వర్యంలో ఆదివారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సుదర్శన్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పని సుదర్శన్ ను ఆదివారం ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు సుదర్శన్ మాట్లాడుతూ ఎన్నుకున్న విలేకరులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహకారం అందిస్తానని ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమాన్ని ఓర్వలేకే మాజీ మంత్రి కొప్పుల విమర్శలు

◆ మాజీ మంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు

ఎండపల్లి, ప్రభాతవార్త:

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శలు చేస్తున్నారని, నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శనివారం ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి అడ్లూరిపై కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఆదివారం అదే ఎస్ ఆర్ గార్డెన్ లో ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో మంత్రి లక్ష్మణ్ కుమార్ నిత్యం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలను మధ్య వర్తుల ప్రమేయం లేకుండా స్వేచ్ఛగా అడిగే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతుందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ను ప్రజలు కలవాలి అంటే ముందుగా వారి అనుచరులను కలవాలనీ లేదంటే కలిసే పరిస్థితి ప్రజలకు లేకపోయేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ నాయకులను ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రశ్నిస్తే ముందస్తు అక్రమ అరెస్టులు చేసిన మీకు కాంగ్రెస్ ప్రభుత్వం పై మీరు మాట్లాడే నైతిక హక్కు లేదని పిసిసి కార్యవర్గ సభ్యులు ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ శైలేందర్ రెడ్డి అన్నారు. గొల్లపల్లి మండలంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కోట్ల రూపాయల అభివృద్ధి చేస్తుందని నిశాంత్ రెడ్డి అన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వారు మాట్లాడారు. గతంలో మీరు సంక్షేమ శాఖ మంత్రిగా మీరు ఉండి గొల్లపల్లి మండల కేంద్రంలో అద్దె బిల్డింగ్ లో ఉన్న గురుకుల పాఠశాల వర్షాలకు కూలిపోతే



కనీసం స్వంత బిల్డింగ్ కట్టించలేని మీరు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది అన్నారు ఉమ్మడి వెల్గటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహజ్యోతి , మహిళలకు,ఉచిత బస్సు ప్రయాణం,ఇలా అనేక సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి గ్రామంలో ప్రతి పేదవాడికి అందేలా చేస్తుంది, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అభివృద్ధిని చూసి చూసి ఓర్వలేకనే కొప్పుల ఈశ్వర్ నోటి కి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఒకప్పుడు ఆయన మాజీ మంత్రి అని స్థాయిని మరిచి దిగజారి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ధర్మపురి కాంగ్రెస్ అధ్యక్షుడు, దినేష్,అలాగే ముస్కు నిశాంత్ రెడ్డి,బుర్ర రాములు, తిరుపతి రెడ్డి,నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, ధర్మపురి మార్కెట్ చైర్మన్ , చిలుముల,లక్ష్మణ్, గాజుల విజయ్,గెల్లు శ్రీనివాస్, సోమిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ నియామకం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోగా అధ్యక్షుడిగా మామిడాల రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శిగా సర్జారావ్, కోశాధికారిగా పప్పుల శ్రీనివాస్ నియామకం కాగా నూతన కార్యవర్గాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు మోర బద్రేశం, కామని శ్రీనివాస్ ,తన్నీరు రాజేందర్, ఇనుగుర్తి రమేష్, పిన్న శ్రీనివాస్, జక్కు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## పలిగిరి రాజేందర్‌కు జానపద కళా పురస్కార్ అవార్డు

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన జానపద కళాకా రుడు పలిగిరి రాజేందర్‌కు పెద్దపెల్లి జిల్లా బసంత్ నగర్ లోని ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు రాష్ట్ర జానపద కళా పురస్కార్ అవార్డును అంద జేశారు.రాజేందర్ గత 25 సంవత్సరాలుగా కళా రంగంలో రానిస్తూ, గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయిలో పలు ప్రదర్శ నలు ఇస్తూ ప్రజలలో సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పి స్తున్నాడు. దాంతో రాజేందర్ సేవల్ని గుర్తించి ఇట్టి అవార్డును పెద్దపెల్లిలో నిర్వహించిన సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేతకాని చేతుల మీదుగా అంద జేశారు. ఈ సందర్భంగా రాజేందర్ ను పలువురు అభినందించారు.

## మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలో మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా హింగ్లె సునిల్, ఉపాధ్యక్షులుగా తుమ్మేటి సుభాష్, ప్రధాన కార్యదర్శిగా మెండె విజేందర్, కోశాధికారిగా కస్తూరి వీరన్న, క్యాషియర్‌గా పిల్లల వీరన్నలు ఎన్నికయ్యారు. అలాగే సలహాదారులుగా రొట్టె జంపయ్య, సముద్రాల సుధాకర్, నూనె భాస్కర్, కస్తూరి వెంకటేశ్వర్లు, నూనె శ్రీను, నూనె వాస్‌దేవ్‌లు ఉన్నారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా సముద్రాల బిక్షపతి ఉండగా ఈ కార్యక్రమంలో నూనె దామోదర్, పొలిశెట్టి సతీష్, మెండె స్వామి, మర్రి సురేష్, గందె నాగులు, ఆకుల మహేష్, నాగరాజు, పొలిశెట్టి దేవేందర్‌లు ఉన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త:





భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ యమధర్మరాజు ఆలయంలో ఆదివారం అర్చకులు అభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో స్వామివారికి పురుష సూక్తం, లక్ష్మీ సూక్తం, ఆయుష్య హోమం తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

నెక్కొండ, జూన్ 22, ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్లకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం భూమిపూజ చేసి ప్రారంభించారు. మండలంలోని చంద్రుగొండ గ్రామంలో పండుగ వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కార్యక్రమానికి భూమిపూజ చేసిన అనంతరం మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. అర్హులందరికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. నర్సంపేట పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్; నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మాజీ జడ్పిటిసి బక్కి కవిత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కెవి.సుబ్బారెడ్డి, ఈదునూరి దిలీప్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, మామిళ్ల మల్లారెడ్డి, బక్కి నరేష్, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు గోక అనిల్, నాయకులు తంశెట్టి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ ఇప్పిస్తానని వృద్ధురాలి వద్ద చోరీ

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త



నర్సంపేట మార్కండేయ కాలనీకి చెందిన మాటేటి సరోజన(70) సర్వేశం(75) దంపతులు అంగడి సెంటర్లో కూరగాయాలు కొనేగుందుకు వెళితే పెన్షన్ ఇప్పిస్తానంటూ గుర్తు తెలియని వ్యక్తి మాయమాటలు చెప్పి ఫోటో తీయాలంటూ మెడలో మూడు తులాల పుస్తెల తాడు తీయమని చెప్పి, తన చేతిలో పెట్టుకొని పెన్షన్ ఫారమ్స్ జిరాక్స్ తీసుకొని రమ్మని చెప్పి పరారయ్యాడు. దీంతో మోసాన్ని గ్రహించిన వృద్ధ దంపతులు లబోదిబోమని పోలీసుస్టేషన్‌ని ఆశ్రయించారు.

# అసంపూర్తి అభివృద్ధి పనుల పురోగతికి వినతి

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనుల పురోగతికి చర్యలు తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు విన్నవించినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన ఇంచార్జ్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన, మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ నేతృత్వం లో ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు.ఈసందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు..అందులో భాగంగా..యూరియా కొరత వల్ల రైతులకు ఇబ్బంది ఏర్పడుతుందని తగినంత యూరియా అందుబాటులో ఉంచాలని,మన ఊరు మన బడి కార్యక్రమంలో మొదలు పెట్టినటువంటి పాఠశాల పనులను వెంటనే పూర్తి అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని గుర్తుచేశారు.ఇటీవల కోరుట్లలోని గణపతి విగ్రహాల తయారీ కేంద్రం వద్ద విద్యుత్ షాక్ తో మరణించిన అల్వాల వినోద్ భార్య శైలజ కి ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరినట్లు పేర్కొన్నారు.మెట్ పల్లి గవర్నమెంట్ హై స్కూల్ శిథిలా వ్యవస్థలో ఉందని రానున్న వర్షాకాలంలో తీవ్ర వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే వివరించగా..మంత్రి స్పందిస్తూ..వెంటనే కలెక్టర్ కు తెలియజేస్తూ మెట్పల్లి పాఠశాల లో ఉన్న విద్యార్థులను వేరే ఏదైనా భవనంలోకి మార్చాలని కలెక్టర్ ను ఆదేశించారు.మెట్ పల్లి పట్టణంలో లో మొదలు పెట్టినటువంటి ఉర్దూ మీడియం హై స్కూల్ అసంపూర్తిగా ఉన్నందువల్ల దానికి కావలసినటువంటి తగు నిధులు మంజూరు చేసి వెంటనే ఆ భవనం పూర్తయ్యేలా చూడాలని,ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలల్లో అదనపు తరగతి గదులు, టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని ఇంచార్జి మంత్రికి విన్నవించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# గ్రామ పంచాయతీ భవనం పూర్తయ్యేది ఎప్పుడో ?

◆పది ఏళ్లుగా పూర్తికాని గ్రామపంచాయతీ కార్యాలయం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ప్రభుత్వాలు మారిన సర్పంచులు మారిన గ్రామపంచాయతీ కార్యాలయం పూర్తి కాకపోవడం పాలకుల పరిపాలనకు నిదర్శనంగా నిలిచింది. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలరాంపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం 2015 2016 సంవత్సరంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి కొద్ది కొద్దిగా పనులు చేస్తూ స్లాబ్ వరకు తీసుకువచ్చారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని చెందిన అప్పటి కాంట్రాక్టర్ ఈ గ్రామపంచాయతీ పనులను చేశాడు. బిల్లులు సరిగ్గా రాలేదా, వచ్చిన వాటికి తగిన అమోంటు సరి కాలేదో ఏమో కానీ ఆ కాంట్రాక్టర్ మధ్యలోనే పనులను నిలిపివేశాడు. దీంతో వచ్చిన సర్పంచ్ లు గ్రామపంచాయతీని పట్టించు కోలేదు. గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ అప్పటికి సర్పంచ్ పదవి కాలం రెండు పర్యాయాలు పూర్తయిన గ్రామపంచాయతీ భవనానికి మోక్షం కలగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారు 18 నెలలు గడిచిన గ్రామస్థాయి ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలకు సర్పంచుల ఎన్నిక జరగలేదు. సుమారు 10 సంవత్సరాల కాలం పూర్తయిన గ్రామపంచాయతీ పూర్తిస్థాయిలో పనులు కాలేక పోయింది. దీంతో అసంపూర్ణంగా ఉన్న గ్రామపంచాయతీ భవనం ఎన్నో ఏళ్లుగా అలాగే ఉండడంతో అక్కడికి వచ్చే ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రభుత్వాలు, మారిన అధికారులు గానీ, నాయకుల గాని పట్టించుకోక పోవడంతో వారి చిత్తశుద్ధి ఏంటో ప్రజలు గమనిస్తున్నారు. ఏండ్లు గడిచిన గ్రామపంచాయతీ భవనం పూర్తి కాకపోవడంతో ఇంకా ఎలాంటి పనులు పూర్తయితాయని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులు, అధికారులు దృష్టి సారించి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేస్తారా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు

# బెదిరింపులకు పాల్పడితే చట్టం తన పని తాను చేసుకొని పోతుంది

### హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ) ప్రభాత వార్త :





హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని, ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చేసి చూపిస్తున్నామని, భవిష్యత్ లో మరిన్ని నిధులు తీసుకువచ్చి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దమ్మక్కపేటలో 20లక్షలతో చేపట్టిన పైప్ లైన్ పనులను కాంగ్రెస్ నేత ప్రణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబానికి తొత్తులుగా మారిన వ్యక్తులు ఎవరు తప్పు చేసిన ఆది ఒప్పు అన్నట్టుగా కేటీఆర్, హరీష్ రావులు మాట్లాడడం సిగ్గుచేటని, అసలు కేసు ఎందుకు అయ్యిందో బీఆర్ఎస్ నాయకులు గమనించాలని అన్నారు. ఒక గ్రానైట్ వ్యాపారిని బెదిరించి 50 లక్షల రూపాయలు ఇస్తావా,చస్తావా అని బెదిరిస్తే వ్యాపారి భార్య హన్మకొండ జిల్లాలోని సుబేదారి పోలీసు స్టేషన్ లో కేసు పెడితే పోలీసులు కేసు నమోదు చేశారనీ, ఏదో ఉద్యమం చేసి రిలీజ్ అయిన వ్యక్తిలాగా సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇవ్వడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని, ఎలాంటి తప్పు చేయకపోతే ముందస్తు బెయిల్ కు ఎందుకు వెళ్లాడనీ.. ? ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి చిల్లర వీధి రౌడీలాగా, రాజకీయ జోకర్ లాగా ప్రవర్తించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. మహిళ ఫిర్యాదు చేస్తే ఆ కేసు మీకు ఫాల్తు కేసులాగా కనపడుతుందా అని కేటీఆర్, హరీష్ రావులను కాంగ్రెస్ నేత ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. ఇదే కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడు 25 లక్షలు ఇచ్చాను అని వ్యాపారి చెప్పింది నిజం కాదా అని, నియోజకవర్గంలో అనేక మందిని ఇబ్బందులకు గురి చేసింది కౌశిక్ రెడ్డి, స్వయంగా బాధితులే ప్రెస్ మీట్ పెట్టి చెప్పారనీ, ఇంకోసారి కౌశిక్ రెడ్డి స్థాయికి మించిన మాటలు మాట్లాడితే గ్రామాల్లో తిరగనియ్యమని ప్రణవ్ హెచ్చరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, సొల్లు బాబు, కొలుగూరి కిరణ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా కాంగ్రెస్ నేత ప్రణవ్..రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కరీంనగర్ జిల్లాలోనీ ఆర్.అండ్.బీ గెస్ట్ హౌస్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలతో పాటు సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్నారని, ఇదే విధానాన్ని కొనసాగించాలని, నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పలువురు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న రాజస్థాన్ గవర్నర్ ఎడిసి నునావత్ ప్రవీణ్ నాయక్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను రాజస్థాన్ గవర్నర్ ఎడిసి నునావత్ ప్రవీణ్ నాయక్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించు కున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించారు. శేష వస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరి వెంట వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట అడిషనల్ ఎస్పీ బాలకోటి ఉన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డితో నీకు పోలికా?

◆హుజురాబాద్ లో నిన్ను లీడర్‌గా ఎవరైనా గుర్తిస్తున్నారా?

◆ కనీసం వార్డు మెంబర్ గానైనా గెలవ గలవా?

◆ కాంగ్రెస్ బాఫూన్ పై బి ఆర్ ఎస్ నేతల విస్మయం

వీణవంక-ప్రభాతవార్త:

కాంగ్రెస్ నాయకునిగా చెప్పుకునే వొడితల ప్రాణం స్థాయిని మించిన విమర్శలు చేస్తూ.. బాఫూన్ లా వ్యవహరిస్తున్నాడని హుజూరాబాద్ బిఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు. ఆదివారం హుజరాబాద్ మండలంలో ప్రణవ్ చేసిన విమర్శలను గులాబీ నేతలు తిప్పికొట్టారు. ప్రణవ్ గతంలో బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాడని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీని విమర్శించి.. కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు లను కలుసుకొని.. వారి పనితీరును మెచ్చుకొని.. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో చేరి.. నీతులు వల్లిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ప్రణవును అసలు నాయకునిగా ఎవరు గుర్తించడం లేదని, ఆయన వార్డ్ మెంబర్స్ స్థాయి కూడా కాదని దుయ్యబట్టారు. ఒక వార్డ్ మెంబర్ స్థాయి కూడా లేని ప్రణవ్.. గొప్ప నాయకులైన వారిపై విమర్శలు చేయడమేమిటని ప్రశ్నించారు. ఆయనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కౌశిక్ రెడ్డి జనంలో నుండి వచ్చిన నాయకుడు.. ప్రజలు మెచ్చిన నాయకుడు.. ప్రజా సమస్యలపై గళం వినిపిస్తున్న నేత.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గడగడ లాడిస్తున్న నేత.. అని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై కౌశిక్ రెడ్డి ప్రతినిత్యం ప్రశ్నిస్తూనే ఉంటారని అన్నారు. కౌశిక్ పెరుగుతున్న ప్రజా ధరణను జీర్ణించుకోలేక అక్రమ కేసులు పెడుతున్నారని వారు ఆరోపించారు. కేసులకు బెదిరితే లేదని, కచ్చితంగా హుజురాబాద్ నియోజకవర్గం లో భవిష్యత్తు కౌశిక్ రెడ్డి అని వారన్నారు. ప్రణవ్ ఇప్పటికైనా.. స్థాయిని మరిచి విమర్శలు మానుకోవాలని.. లేకుంటే రాబోయే కాలంలో ప్రజలు బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు.బీఆర్ఎస్ యూత్ నాయకులు మధుసూదన్ రెడ్డి, బొబ్బల శ్రీధర్ రెడ్డి, చరణ్, భార్గవ్, మరియు మర్రి క్రాంతి, తీళిళీజు నాయకుడు రాహుల్, దాసారపు శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల రాకేష్, మరియు కార్యకర్తలు నాగరాజు, రఘువరన్, మహేష్, వినయ్, రాజశేఖర్, రాజిరెడ్డి, సురేష్, దిలీప్, శ్రీకాంత్, అరుణ్ తదితరులు ఈ ఖండన కార్యక్రమంలో పాల్గొన్నారు.

